నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 21-3-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి:29 సంచిక: 169 పేజీలు:6 వెల: రూ.1/-

ప్రజల అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలి: కలెక్టర్

ఖమ్మం,మార్చి 20: (నేటినిజం ప్రతినిధి): ప్రజల అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అధికారులను ఆదేశించారు. "గ్రీవెన్స్ డే" సందర్భంగా జిల్లా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయల భవన సముదాయ సమావేశ మందిరంలో అర్జీలను కలెక్టర్ స్వీకరించారు.భూసమస్యలు, పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆసరా,వికలాంగ పెన్షన్ల మంజూరు తదితర సమస్యలపై అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలన చేసి సత్వర పరిష్కార చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కామేపల్లి మండలం కొత్త లింగాలకు చెందిన పర్సా ఈశ్వరమ్మ తాను 5 సంవత్సరాలుగా బోదకాలు వ్యాధితో బాధపడుతున్నాని ఏ పనిచేయాలేకపోవడంతో ఇళ్లు గడవడం కష్టంగా ఉందని తనకు బోదకాలు బాదితులకు అందించే ఆసరా పింఛను ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును, వైరా మున్సిపాలిటీ 20 వ వార్డు కొణిజర్ల మండలానికి చెందిన కొర్రా వెంకన్న తనకు సంవత్సరం క్రితం పక్షవాతం రావడం జరిగినదని కాళ్లు, చేతులు చచ్చుపడటం వల్లన ఏ పనిచేయలేని పరిస్థితితో కుటుంబం గడవడం చాలా కష్టంగా ఉన్నదని తనకు వికలాంగుల పించను మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాల్సిండి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి కలెక్టర్ సూచించారు.

25న ఇస్రో సహాయంతో 36 ఇంటర్నెట్ శాటిలైట్ల ప్రయోగించనున్నది

హైదరాబాద్ మార్చ్ 20 : భారతీ ఎంటర్‌ప్రైజస్ ప్రోత్సాహంతో వన్‌వెబ్ కంపెనీ .. ఇస్రో సహాయంతో 36 ఇంటర్నెట్ శాటిలైట్లను ప్రయోగించనున్నది. మార్చి 25వ తేదీన ఆ ప్రయోగం జరగనున్నట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. గ్లోబల్ ఎల్ఈవో కాన్‌స్టెల్లేషన్‌లో భాగంగా ఆ ప్రాజెక్టును చేపట్టారు. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్నుంచి ఆ శాటిలైట్లను ప్రయోగిస్తారు. ఇప్పటి వరకు వన్‌వెబ్ సంస్థ 18 సార్లు శాటిలైట్లను ప్రయోగించింది. ఈ ఏడాది ఇది మూడవ పరీక్ష కానున్నది. 36 శాటిలైట్ల ప్రయోగం సందర్భంగా వన్‌వెబ్ కంపెనీ స్టేట్మెంట్ రిలీజ్ చేసింది. వన్‌వెబ్ చరిత్రలో ఇది ప్రతిష్టాత్మక మైలురాయిగా నిలుస్తుందని చెప్పారు. వన్‌వెబ్ శాటిలైట్లను ఇస్రో ప్రయోగించడం ఇది రెండవసారి అవుతుంది. ఇస్రోకు చెందిన కమర్షియల్ విభాగం ఎన్ఎస్ఐఎల్ఈ ప్రయోగాన్ని నిర్వహిస్తుంది. లాంచ్ వెహికిల్ మార్క్-3 రాకెట్ ద్వారా .. లో ఎర్త్ ఆర్బిట్‌లోకి శాటిలైట్లను పంపనున్నారు.వన్‌వెబ్ కంపెనీ ఇటీవల స్పేస్ఎక్స్ ఫాల్కన్-9 రాకెట్ ద్వారా 40 ఇంటర్నెట్ శాటిలైట్లను ప్రయోగించిన విషయం తెలిసిందే.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో జాజుల శ్రీనివాస్ గౌడ్ బేటి

హైదరాబాద్ మార్చ్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్)బిసి జనగణన పై జాతీయ స్తాయిలో అఖిలపక్ష సమావేశం పెట్టాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ డిమాండ్ చేసారు. ఈ మేరకు హైదరబాద్ లోని బిజేపి రాష్ట్ర పార్టి కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని బిసీల ప్రతినిధుల బృందం కలిసివినతి పత్రం సమర్పించారు.బీసీ డిమాండ్లపై ప్రధాని నరేంద్ర మోదీ గారిని ఓప్పించాలని జాజుల కిషన్ రెడ్డి ని కోరారు.కేంద్ర మంత్రిని కలిసిన వారిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బి మణిమంజరి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్, బిసి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి బండిగారి రాజు, బాస్కర్ తదితరులు ఉన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ఖమ్మం,మార్చి 20: (నేటినిజం ప్రతినిధి): నయాబజార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సోమవారం ఆకస్మికంగా తణిఖీ చేసారు.పరీక్షా కేంద్రంలో విద్యార్థులను హాల్ టికెట్స్‌తో సరిపోల్చి పరిశీలించారు.మాస్ కాపీయింగ్ జరుగకుండా బాధ్యులు పర్యవేక్షించా లని ఇన్‌విజిలెటర్స్‌ను ఆదేశించారు.విద్యార్థులకు కల్పించిన మౌళిక వసతులను పరిశీలించారు. పరీక్షా హాలులో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు,వెలుతురు,ఉండాలని,త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు.పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికారలు,సెల్‌ఫోన్ అనుమతించరాదని, సమీపంలో ఎటువంటి జీరాక్స్ సెంటర్లు ఉండరాదని,144 సెక్షన్ పటిష్టంగా అమలు చేయాలని సంబంధిత పోలీసు అధికారులకు కలెక్టర్ సూచించారు.

అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్, నిరుద్యోగ భృతి : రాహుల్ గాంధీ

బెంగళూర్, మార్చి 20: కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ గ్రాడ్యుయేట్లకు రెండేండ్ల పాటు నెలకు రూ. 3000 అందచేస్తామని, డిప్లమో హోల్డర్లకు రూ. 1500 ఇస్తామని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. బెలగావిలో సోమవారం జరిగిన ర్యాలీలో రాహుల్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, కాంట్రాక్టర్ల నుంచి కాషాయ ప్రభుత్వం 40 శాతం కమిషన్లు దండుకుంటోందని ఆరోపించారు.తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఐదేండ్లలో యువతకు పది లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని రాష్ట్రంలో 2.5 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాహుల్ పేర్కొన్నారు.తాను చేపట్టిన భారత్ జోడో యాత్ర సందర్భంగా నిరుద్యోగ యువత తనను కలిసి రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు లేవని వాపోయారని గుర్తుచేసుకున్నారు. మహిళలు కూడా వారి సమస్యలను తనతో విన్నవించుకున్నారని చెప్పారు.తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మహిళలందరికీ నెలకు రూ. 2000 అందచేస్తామని, దారిద్ర్య రేఖన దిగువన ఉన్న కుటుంబాలకు పది కిలోల బియ్యం ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. భారత్ జోడో ం, అందరినీ గౌరవించే తత్వం తమదని చెప్పుకొచ్చారు. దేశం ఏ కొద్ది మందిదో కాదని, ఈ దేశం అందరిదనీ అన్నారు.

చరిత్రలో నేటినిజం



కం॥ మానిషుడను నటనమను లో
గానమునకు ప్రాణమునిచ్చు కాపిటలుగుడై
"రాణి"గ హిందీ తెలిపై
రాణించెన "రాణి"నటుల స్ఫూర్తి శేషునే!!

(మార్చి 21హిందీ నటి రాణీముఖర్జీ జననం...)

-రాధశ్రీ

సెల్:9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

తెలంగాణ గొప్పదనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత బీఆర్ఎస్‌దే : మంత్రి తలసాని

హైదరాబాద్, మార్చి 20: తెలంగాణ గొప్పదనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత బీఆర్ఎస్ పార్టీదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని మొండా మార్కెట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం కేసీఆర్ నాయకత్వంలో పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. రాష్ట్రంలోని అన్నివర్గాల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంతో పేదల సొంతింటి ఇంటి కల సాకారం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, ప్రతిపక్షాల నాయకులకు అవేవీ కనిపించడం లేదని విమర్శించారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీపై బీజేపీ, కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు అర్థరహితమన్నారు. అన్నిమతాలను తెలంగాణ ప్రభుత్వం సమానంగా గౌరవిస్తుందని, కొన్ని పార్టీలు మతాలతో రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు.

యాసంగి ధాన్యం సేకరణలో తెలంగాణ నెంబర్ వన్: మంత్రి గంగుల

హైదరాబాద్, మార్చి 20:యాసంగి ధాన్యం సేకరణలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్నదని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ చెప్పారు. యాసంగి ధాన్యం సేకరణ యాక్షన్ ప్లాన్ రూపకల్పనపై ఈరోజు అన్ని జిల్లాల అడిషనల్ కలెక్టర్లు, కంటైనర్ కార్పోరేషన్ ఈడీ, పౌరసరఫరాల డీసీఎస్వోలు, డీఎంలతో ఎంసీఆర్ హెచ్ఆర్డీలో, ఎఫ్‌సీఐ ఉన్నతాధికారులతో మంత్రి గంగుల కమలాకర్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

అనంతరం గంగుల మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ దార్శనికతతో తెలంగాణను దేశానికి అన్నపూర్ణగా మార్చారన్నారు. రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటివరకు రైతాంగానికి 1.21 కోట్ల కోట్లను ధాన్యం సేకరణ ద్వారా అందజేశారని చెప్పారు. సీఎం కేసీఆర్ కృషితో రైతు బంధు, 24 గంటల ఉచిత కరెంటు, ఎంఎస్పీతో ధాన్యం సేకరణ తదితర రైతు అనుకూల విధానాలతో దేశంలోనే యాసంగి ధాన్యం సేకరణలో మొదటి స్థాయిలో నిలిచామని, అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ రాబోయే యాసంగి ధాన్యం సేకరణకు సమాయాత్తమవ్వాలని అధికారులకు సూచించారు.

కరోనా సంక్షోభంలోనూ 92 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలుపుతూనే.. విధుల్లో అలసత్వం ప్రదర్శించినా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి గంగుల హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల గుర్తింపు, జియోటాగింగ్, ట్రాన్స్ పోర్టు, మిల్లర్ల అనుసంధానం, గన్నీలు, ప్యాడీ క్లీనర్లు, మాయిశ్చర్ మిషన్లు, టార్పాలిన్లు తదితర అన్ని వనరులను సంపూర్ణంగా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఉన్నతాధికారులతో అన్ని అంశాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించిన మంత్రి గంగుల అకాల వర్షాలు పడినా కొనుగోలు ఏర్పాట్లు చేసేలా సమగ్ర యాక్షన్ ప్లాన్‌ను రూపొందించి ముఖ్యమంత్రి ఆమోదానికి పంపుతామని చెప్పారు. సివిల్ సప్లయ్స్ శాఖకు సంబంధించిన సేవలను పౌరులకు మరింత చేరువ చేసేందుకు ఐవీఆర్ఎస్ నెంబర్ 7997512345ను మంత్రి గంగుల ప్రారంభించారు. వీటి ద్వారా కొత్త ఎప్ఎస్‌వీ కార్డుల సమన్వయ పరిష్కారం, పోర్టబులిటీకి వీలు కలుగుతుంది. కార్యక్రమంలో మంత్రితోపాటు పౌరసరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, పౌరసరఫరాల కమిషనర్ వి అనిల్ కుమార్, ఎఫ్‌సీఐ డీజీఎం కిరణ్ కుమార్, కంట్వేర్ ఈడీ జీఆర్ శేషగిరి రావ్, అన్ని జిల్లాల అడిషనల్ కలెక్టర్లు, పౌరసరఫరాల జీఎంలు, డిసీఎస్వోలు, డీఎంలు పాల్గొన్నారు.

ధరణిలో అందుబాటులోకి మరిన్ని సేవలు

-రెవెన్యూ శాఖ కసరత్తు

హైదరాబాద్, మార్చి 20 : వ్యవసాయ భూ లావాదేవీలను మరింత సులభతరం చేస్తూ ధరణిలో మరిన్ని సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు రెవెన్యూ శాఖ కసరత్తు చేస్తున్నది. భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) విజ్ఞప్తి మేరకు ధరణి పోర్టల్‌లో కొత్త మాడ్యూల్స్ ప్రవేశపెట్టేందుకు ఇటీవలే రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ అనుమతి ఇచ్చారు. అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ (ఏజీపీఏ), స్పెషల్ పవర్ ఆఫ్ అటార్నీ(ఎస్పీఏ), స్టాంపుడ్యూటీ సర్దుబాటు వంటి వాటితో పాటు క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులకు పరిష్కారం చూపేలా మరికొన్ని సేవలు అందుబాటులోకి రానున్నట్లు తెలుస్తున్నది. కంపెనీల భూములకు సంబంధించి కొత్త సేవలను అందుబాటులోకి తెస్తున్నట్లు సమాచారం. ధరణి పోర్టల్‌ను సీఎం కేసీఆర్ 2020 అక్టోబర్ 27న ప్రారంభించారు. అప్పటి నుంచి క్షేత్రస్థాయిలో ఇబ్బందులను పరిశీలిస్తూ, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం ఒక్కో మాడ్యూల్‌ను ప్రవేశపెడుతూ వస్తున్నది. మరోవైపు తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా), ఆర్డీవోల సంఘం వంటి రెవెన్యూ ఉద్యోగ సంఘాలు ధరణిలో కావాల్సిన అదనపు సేవలపై ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇస్తున్నాయి. వీటన్నింటి ఆధారంగా కొత్త మాడ్యూల్స్ తేవాలని రెవెన్యూ శాఖ నిర్ణయించింది. వీటికి సంబంధించి సాఫ్ట్‌వేర్ సిద్ధమైందని, టెస్టింగ్ జరుగుతున్నదని సమాచారం.

ఇప్పటికే 33 మాడ్యూల్స్

కొత్తగా వచ్చే సేవలను ప్రత్యేక మాడ్యూల్స్ రూపంలో తేవాలా? లేదా ఇప్పటికే ఉన్న మాడ్యూల్‌లో ఆప్షన్లుగా తేవాలా? అని అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే ధరణి పోర్టల్‌లో ప్రస్తుతం 33 రకాల మాడ్యూల్స్ అందుబాటులో ఉన్నాయి. మరో మూడు, నాలుగు మాడ్యూల్స్ వస్తే డ్యాష్‌బోర్డ్ చాంతాడంత పొడవు అవుతుందని అధికారులు ఆలోచిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాత, కొత్త మాడ్యూల్స్‌లో ఒకేవిధమైన సేవలు అందించే వాటిని విలీనం చేసి, మాడ్యూల్స్ సంఖ్యను కుదించాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఉదాహరణకు స్లాట్ బుకింగ్‌కు, స్లాట్ రీషెడ్యూల్‌కు (తేదీ మార్పు), స్లాట్ క్యాన్సిలేషన్ (రద్దు)కు మూడు మాడ్యూల్స్ వేర్వేరుగా ఉన్నాయి. ఈ మూడింటినీ ఒకే మాడ్యూల్‌లోకి తేవచ్చు. రిజిస్ట్రేషన్‌కు సంబంధించి సేల్, గిఫ్ట్, సక్సెషన్ (ఫౌతి), పార్టిషన్ వేర్వేరుగా ఉన్నాయి. వీటిని కూడా ఒకే మాడ్యూల్ కిందికి తీసుకురావొచ్చు. ఇలా విలీనం చేయడం వల్ల మాడ్యూల్స్ సంఖ్య తగ్గడంతోపాటు సేవలు మరింత సులభం అవుతాయని అధికారులు ఆలోచిస్తున్నారు.

20 లక్షలకుపైగా రిజిస్ట్రేషన్లు

ధరణి పోర్టల్ సేవలు 2020 నవంబర్ 2వ తేదీ నుంచి అందుబాటులోకి వచ్చాయి. అప్పటి నుంచి ఇప్పటివరకు 20 లక్షలకుపైగా రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయి. నాలా కన్వర్షన్, పెండింగ్ మ్యుటేషన్లు, వివిధ మాడ్యూల్స్ కింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారం.. వంటివన్నీ మినహాయిస్తే కేవలం భూముల అమ్మకాలు, వారసత్వ బదిలీలు, భాగపంపకాలు, బహుమతుల రూపంలోనే 20 లక్షలకుపైగా లావాదేవీలు జరిగాయి. దీంతోపాటు లక్షకుపైగా నాలా కన్వర్షన్ జరిగాయి.

కేంద్రం నుంచి నిధులు సాధించలేని చవటలు, దద్దమ్మలు..-ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

జనగామ, మార్చి 20:ప్రపంచం అబ్బురపడేలా కేసీఆర్ పాలనా సంస్కరణలు, సంక్షేమ, అభివృద్ధి పథకాలతో దేశం ఆచరించేలా తీర్చిదిద్దుతున్న తెలంగాణకు కేంద్ర నిధులు, పెండింగ్ ప్రాజెక్టులు సాధించలేని బీజేపీ నాయకులు చవటలు, సన్నాలు, దద్దమ్మల్లా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మండిపడ్డారు. జనగామలో వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో సోమ వారం స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే రాజయ్యతో కలిసి పాల్గొని మాట్లాడారు.

మత విద్వేషాలను రెచ్చగొడుతూ ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్న బీజేపీ ప్రజలకు మేలు చేసే పథకాలు, కార్యక్రమాలు చేపట్టకపోగా ధరలను పెంచడంలో పోటీపడుతున్నారని విమర్శించారు.

కేంద్రం ప్రభుత్వరంగ సంస్థలను అమ్ముకొని పరిపాలిస్తుంటే తెలంగాణ సీఎం కేసీఆర్ శ్రమను నమ్ముకొని ప్రజాపాలన సాగిస్తున్నారని చెప్పారు. సృష్టికే ప్రతిసృష్టిగా పారేనదిని ఎదురు మళ్లించి.. రైతుబంధు, రైతుబీమా, దళితబంధు, కేసీఆర్‌కిట్ వంటి అనేక సంక్షేమ పథకాలు దేశం ఆచరించేలా సంస్కరణలు తెస్తున్న బీఆర్ఎస్ అధినేతపై, తెలంగాణ ప్రభుత్వంపై పల్లెత్తు మాటన్నా ప్రజలు ఊరుకోరు ఖబడ్దార్ అంటూ ముత్తిరెడ్డి హెచ్చరించారు.

తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు పనికివచ్చే అభివృద్ధి, సంక్షేమ పథకాలు, సంస్కరణలు అమలు చేసే సంస్కృతి మాదైతే.. ధరలు పెంచి ప్రజల ఆస్తులు అమ్మే సంస్కృతి కేంద్రంలోని బీజేపీదని విమర్శించారు. ప్రజలకు సేవ చేయడమంటే తుపాకీ రాముడు మాట్లాడినట్లు బీజేపీ, కాంగ్రెస్ అధ్యక్షులు బండి సంజయ్, రేవంత్‌రెడ్డి మాదిరిగా ఎటుపడితే అటు వాగడం కాదని.. ప్రజలకు పనికివచ్చే పథకాలను విజయవంతంగా ముందుకు తీసుకుపోవడం అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దుర్భిక్షం.. దారిద్ర్యం చూసిన తెలంగాణ ఇప్పుడు దేశానికే అన్నం పెట్టే స్థాయికి చేరడానికి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ త్యాగం ఎంతో ఉందన్న సంగతి మరిచిపోవద్దన్నారు.

ఒకప్పుడు చుక్కనీరందక బీడుగా మారిన భూములు, బిందెడు నీళ్ల కోసం అల్లాడిన జనగామ కరువుగడ్డ ఇప్పుడు కోనసీమ అయ్యిందంటే స్వరాష్ట్రం వల్లేనని ముత్తిరెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గడిచిన ఎనిమిదేళ్లలో వ్యవసాయ రంగంలో తెచ్చిన విప్లవాత్మక, వినూత్న సంస్కరణలు, మార్పులు వచ్చాయన్నారు. ఒకనాడు తినేందుకు గంజి మెతుకులు దొరకని తెలంగాణ ఇప్పుడు దేశంలో 130కోట్ల జనాభాలో 100కోట్ల మందికి అన్నంపెట్టే స్థాయికి ఎదిగిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రానికి ఏమీ చేయకపోగా ఇన్నీ చేస్తున్న.. టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బండి సంజయ్ దొంగ మాటలతో మభ్యపెట్టేలా వ్యవహరిస్తే బీఆర్ఎస్ శ్రేణులు ఊరుకోరు ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు.

తెలంగాణ గవర్నర్‌కి నోటీసులు ఇవ్వబోము :సుప్రీంకోర్ట్..

న్యూ ఢిల్లీ మార్చ్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ బిల్లులను ఆమోదించడంలేదంటూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు లో సోమవారం విచారణ జరిగింది. ఇందుకు సంబంధించి గవర్నర్‌కు నోటీసులు జారీ చేసేందుకు సీజేఐ చంద్రచూడ్ ధర్మాసనం తొలుత సిద్ధపడింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పందనను కూడా తెలుసుకోవాలని భావించింది. అయితే గవర్నర్‌కు నోటీసులు ఇవ్వవద్దని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విజ్ఞప్తి చేయడంతో కోర్ట్ వెనక్కి తగ్గింది.గవర్నర్, కేంద్రానికి నోటీసులు ఇస్తే అది తప్పుడు సంప్రదాయానికి దారి తీస్తుందని తుషార్ మెహతా పేర్కొన్నారు. గవర్నర్ పదవి రాజ్యాంగబద్ధమైనదని, అటువంటి వారికి నోటీసులు ఇవ్వడం సరికాదని ఆయన సూచించారు. తెలంగాణ ప్రభుత్వం చెబుతున్న బిల్లులలో కొన్నింటిని కొద్ది రోజుల క్రితమే పంపారని... అసలు విషయం ఏమిటో తెలుసుకొని కోర్టుకు నివేదిస్తానని చెబుతాన్నారు. దీంతో సోమవారం కల్లా కోర్టుకు వివరాలు చెప్పాలని సీజేఐ చంద్రచూడ్ సూచించారు. తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేశారు. కాగా ప్రభుత్వం పంపిన బిల్లులను గవర్నర్ వెంటనే ఆమోదించేలా ఆదేశాలు ఇవ్వాలని తెలంగాణ సర్కారు పిటిషన్‌లో కోరిన విషయం తెలిసిందే.

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విస్తృతంగా సేవలందించండి

-రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలకు టైం కేటాయించండి

-కార్పొరేటర్లకు, డివిజన్ల అధ్యక్షులకు, యువతకు ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సూచన



కరీంనగర్, మార్చి 20: (నేటినిజం ప్రతినిధి): .ఎంఐఎం పార్టీ కృషి వల్లనే తెలంగాణ రాష్ట్రంలో ముస్లింలు అత్యంత భద్రతలో ఉన్నారని, అందుకే రాష్ట్రంలో ముస్లిం సమాజంతో పాటు ఎస్సీ, ఎస్టీ, బిసి సమాజమంతా ఎంఐఎం అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ నాయకత్వాన్ని బలపర్చాలని ఎంఐఎం నగర అధ్యక్షుడు, తెలంగాణ హజ్ కమిటి సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. ఆదివారం రాత్రి నగరంలోని 53వ డివిజన్ అధ్యక్షుడు ఇబ్రహీం బియబాని అడ్వకేట్ ఆధ్వర్యంలో డివిజన్ సందర్శన, హాలాతే హజీరా కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ నగరంలో పవిత్ర రంజాన్ మాసంలో అత్యధిక సమయాన్ని ప్రత్యేక ప్రార్థనలకు కేటాయించాలని, అనవసరమైన పనులకు సోషల్ మీడియాను వాడొద్దని, రోజా, నమాజ్, తరావీహ్, ప్రత్యేక దుఆ చేయాలని యువతకు పిలుపు నిచ్చారు. 35 డివిజన్ల లో ఎంఐఎం పార్టీ పటిష్టంగా ఉందని, ఎంఐఎం కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు, కార్యదర్శులు నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంఐఎం ను క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు, తమ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు బూత్ స్థాయిలో కన్వీనర్లను, సోషల్ మీడియా ఆర్గనైజర్ లను నియామక ప్రక్రియ కొనసాగుతుందన్నారు. 53వ డివిజన్ లో ఇబ్రహీం బియబానిని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కార్పొరేటర్ గా గెలిపించాలని, ఇబ్రహీం గతంలో రెండు సార్లు స్వల్పకాలిక ఓట్ల తేడాతో ఓటమి చెందాడన్నారు. డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీ హఫీజ్ సయ్యద్ మొయిజూద్దీన్ ఖాద్రీ యూసుఫ్, ఖమరుద్దీన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అఖీల్ ఫిరోజ్, కార్పొరేటర్ శర్ఫుద్దీన్, నాయకులు ఆతిన, అలిబాబా, అజర్ దబీర్, సాజిద్, అన్నేమల్ల సురేష్, సుధాకర్, అజీముల్లాహ్ ఖాన్, ఫర్హాజ్ అలీ, షకిలుద్దీన్, ఫసియుద్దీన్ ఖాలీద్, అహ్మద్ ఖాన్, ఖాలీద్, బాస్ తదితరులు పాల్గొన్నారు.

సహృదయ (రి.నెం.2061/96)

సాహిత్య సాంస్కృతిక సంస్థ, వరంగల్లు

ఆహ్వానము

శ్రీ శోభకృత్ ఉగాది ఉత్సవము

ముఖ్య అతిథి : శ్రీ పరాంకుశం వెంకటకృష్ణ
చీఫ్ ఇంజనీర్, ఇరిగేషన్ క్వాలిటీ కంట్రోల్, హైదరాబాద్.

ఆత్మీయ అతిథి : శ్రీ వల్లపైడి
అధ్యాపకులు, మర్కజి ప్రభుత్వ ఉన్నత పాఠశాల,హనుమకొండ.

పంచాంగ పఠనం: శ్రీ నమిలికొండ విశ్వేశ్వరరావు, హనుమకొండ.

వేణుగాన సంగీత విభావరి

నాళ్ళ చెరువు ఆనంద తీర్థ
వేణుగాన విద్వాంసులు, హైదరాబాద్

సహకారం: కీబోర్డ్: కొరుపోజు శ్రీనివాస చారి, సంగీత దర్శకులు

తబలా: ఎస్.కె. వాజిద్ హుస్సేన్ జాఫర్, రిథమ్ పాడ్: కృష్ణ

తేది : 22-03-2023, బుధవారం సాయంత్రం 6.15 గం.లకు

వేదిక: ప్రభుత్వ మర్కజి ఉన్నత పాఠశాల, లష్కర్‌బజార్, హనుమకొండ.

అందరూ ఆహ్వానితులే

జి. గిరిజామనోహరబాబు, అధ్యక్షులు

డా.ఎస్.వి.ఎస్.చారి, ప్రధాన కార్యదర్శి

భూగ్రహ ఊపిరితిత్తులు సువిశాల అడవులే..!

(21 మార్చి 'అంతర్జాతీయ అడవుల పరిరక్షణ దినం' సందర్భంగా)

అడవులు, హరితవనాల వనరులు భూతవర్తమానభవిష్యత్ తరాల సంపూర్ణ ఆరోగ్యానికి, వాతావరణ సానుకూల మార్పులకు, జీవవైవిధ్య పరిరక్షణకు, ప్రపంచ సుస్థిరాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఐరాస చేపట్టిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలైన పేదరిక నిర్మూలన, వాతావరణ సమతుల్యత, ఆర్థిక ప్రగతి, సామాజిక వికాసం, ఆరోగ్య ప్రయోజనాలు వంటి అంశాల సాధనకు అడవులు ప్రధాన భూమికను నిర్వహిస్తున్నాయి. అడవుల నరికివేత, హరిత సంపద తరుగుదల వల్ల విశ్వ మానవాళి ఉనికే ప్రమాదం పడనుంది.

అడవులతోనే జీవకోటి ఆరోగ్యం:

భూమాతకు ఊపిరితిత్తులుగా మరియు కర్బన షోషణ (కార్బన్ సింక్‌లు) కేంద్రాలుగా అడవులు సకల జీవకోటికి ఎనలేని సేవలను అందిస్తున్నాయి. అడవుల పరిరక్షణ పట్ల సామాన్యులకు అవగాహన కల్పించే ప్రయత్నాలలో భాగంగా ప్రతి ఏటా 21 మార్చి రోజున ఐరాసలోని 'ఆహారం మరియు వ్యవసాయ సంస్థ (ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్)' విభాగం నేతృత్వంలో 2013 నుంచి 'అంతర్జాతీయ అడవుల పరిరక్షణ దినం' జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ ఏడాది అంతర్జాతీయ అడవుల పరిరక్షణ దినం-2023 వేడుకలకు 'ఫారెస్ట్ అండ్ హెల్త్' అనే అంశాన్ని నినాదంగా తీసుకున్నారు. ఐరాస తీర్మానం ప్రకారం 2021 - 2030 దశాబ్దాన్ని 'ఐరాస పర్యావరణ లేదా జీవావరణ వ్యవస్థ పునరుద్ధరణ దశాబ్దం'గా కూడా ప్రకటించడం జరిగింది. ఐరాస చోరవతో 2011 సంవత్సరాన్ని 'అంతర్జాతీయ అడవుల పరిరక్షణ సంవత్సరం'గా పాటించడం జరిగింది.

అడవుల అపార ప్రయోజనాలు:

ప్రపంచవ్యాప్తంగా 1.6 బిలియన్ల గిరిజన ప్రజలు ప్రత్యక్షంగా ఆహారం, గృహాలు, శక్తి, ఔషధాలు, ఆదాయ వనరుల కోసం అడవులపై ఆధారపడి ఉన్నారు. ప్రపంచ అడవుల వల్ల 80 శాతం భూసంబంధ జీవవైవిధ్యం ఫలిస్తున్నది. విశ్వవ్యాప్తంగా ప్రతి ఏటా 13 మిలియన్ హెక్టార్ల (32 మిలియన్ ఎకరాలు) అడవులను నరికి వేయడం, దాదాపు 20 శాతం వరకు హరితగృహ వాయు ఉద్గారాలు వెలువడుతున్నాయి. అడవులతో మానవాళికి గృహ కలప, పేపర్, ఫర్నీచర్, ఔషధాలు, జిగురు, వంట చెరుకు, ఆహారం, పూలు, కాయలు, ఫలాలు, శుద్ధ జలం, పశుగ్రాసం, పీచు పదార్థాలు, నూనెలు లాంటి ప్రత్యక్ష ప్రయోజనాలు కలుగుతాయి. వానలు కురవడం, భూతాపం తగ్గడం, హరిత గృహ వాయువులను పీల్చడం, జీవవైవిధ్య పరిరక్షణ, జీవులకు ఆవాసాలు, నీడలు, నేల నాణ్యత పెరగడం, నేల కోత మరియు వారదలను అరికట్టడడం, వాతావరణ సానుకూల మార్పులు రావడం, ఆక్సీజన్‌ను వదిలి కార్బన్ డై ఆక్సైడ్‌ను శోషణం చేసుకోవడం, శీతల వాతావరణ కల్పన లాంటి పరోక్షం ప్రయోజనాలు కూడా కలుగుతాయి.

అడవుల నరికివేత జీవ మనుగడకే శాపం:

భూగోళంపై ఉన్న నేలలో కనీసం 30 శాతం అడవులు ఆక్రమించి ఉండాలి. ప్రతి ఏటా 2 బిలియన్ టన్నుల కార్బన్‌ను తోలగించవలసిన బృహత్ కార్యం అడవులు నిర్వహించాలి. అడవులు నరికి వేసిన ఫలితంగా కరువు తాండవం చేస్తున్నది. పోడు వ్యవసాయం కోసం నిరంతరం అడవుల నరికివేత జరుగుతోంది. ప్రభుత్వ యంత్రాంగం, పౌరుల ప్రమేయంతో నేడు దాదాపు 50 శాతం అడవుల నరికివేత తగ్గడం గమనించారు. అడవుల విస్తీర్ణం తగ్గిన ఫలితంగా ఏనుగులు, పులులు, ఎలుగుబంట్లు లాంటి క్రూరమృగాలు జనావాసాల్లోకి రావడం, ప్రజల పశువుల/మేకల/గొర్రెల ప్రాణాలు తీయడంతో జునోటిక్ వ్యాధులు సంక్రమించడం జరుగుతోంది.

అడవుల పరిరక్షణ చర్యలు:

అడవుల పరిరక్షణకు తీసుకోవలసిన చర్యల్లో భాగంగా ప్రణాళికాబద్ధంగా అడవుల నరికివేత, నరికిన చోట తిరిగి వనాలు పెంచడం, అడవులు కాలిపోవడాన్ని కట్టడి చేయడం, అడవులను పెంచడం, మానవ ఆవాసాలలో చెట్లు పెంచడం, ఇంటింటా హరిత తివాచీలు పరచడం, పోడు వ్యవసాయాన్ని నిషేధించడం, అడవుల రక్షణ, అక్రమ కలప/గంధం రవాణాను కట్టడి చేయడం, ప్రతి ఏటా పెద్ద ఎత్తున మె?క్కలు నాటడం, వన్యప్రాణులను రక్షించుకోవడం, అటవీ ఉత్పత్తులతో ఆదాయం పెంచుకోవడం, అడవులను పర్యాటక స్థలాలుగా మార్చడం, కలప ఫర్నీచర్ వాడకం తగ్గించడం, పేపర్ వాడకాన్ని తగ్గించడం, ఒక చెట్టును నరికే ముందు 10 మె?క్కలు నాటి పరిరక్షించడం లాంటివి వస్తాయి.

మనిషి లేకుండా అడవులు మనగలుగుతాయి, కాని అడవులు లేకుండా మనిషి మనుగడ అసాధ్యమని మనందరికీ తెలుసు. అడవులను, హరిత తివాచీలను పరిరక్షించుకుందాం, పచ్చని సంసారాలను ప్రేమగా నిర్మించుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం..!

సంగారెడ్డి, మార్చి 20 (నేటి నిజం ప్రతినిధి) సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్ రెవిన్యూ డివిజనల్ అధికారులు నగేష్, రమేష్ బాబు, అంబాదాస్ లు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ప్రజావాణిలో మొత్తం (43) దరఖాస్తులు రాగా, రెవెన్యూ శాఖకు సంబంధించి (18), ఇతర శాఖలకు సంబంధించి (25) దరఖాస్తులు వచ్చాయి.

భూ సమస్యలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పింఛన్లు, స్వయం ఉపాధికి రుణం మంజూరు,తదితర సమస్యలపై అర్జీలు అందాయి.

ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధి కారులు, కలెక్టరేట్ ఏ ఓ,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో మరో రెండు రోజులు వానలు : హైదరాబాద్ వాతావరణ కేంద్రం

హైదరాబాద్ మార్చ్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):రాష్ట్రంలో మరో రెండురోజులు వానలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదివారం సాయం నుంచి సోమవారం ఉదయం వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆదిలాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, వరంగల్, హన్మకొండ, జనగాం, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులతో వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది.అలాగే పలు చోట్ల ఉరుములు, మెరుపులతో వర్షాలు పడుతాయని చెప్పింది. అలాగే సోమవారం నుంచి మంగళవారం ఉదయం వరకు సైతం పలుచోట్ల అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఇవాళ ఉదయం వరకు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షం కురిసింది. అత్యధికంగా ములుగు జిల్లా వెంకటాపురంలో 156 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైంది. అలాగే కరీంనగర్, పెద్దపల్లి, మెదక్, సిద్ధిపేట, హన్మకొండ, వరంగల్, కొత్తగూడెం, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి.

డిజిటల్ ఆరోగ్యం- సార్వత్రిక ఆరోగ్య కవరేజీని ఆఖరి పౌరుని వరకు చేర్చడం అన్న అంశంపై రెండురోజుల అంతర్జాతీయ సదస్సుకు అధ్యక్షత వహించనున్న డాక్టర్ మన్‌సుఖ్ మాండవీయ

న్యూఢిల్లీ, మార్చి 20:గత అధ్యక్షుల ఫలవంతమైన చర్యలు, వాగ్దానాల ఆసరాగా భారతదేశపు జి 20 అధ్యతలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, డబ్ల్యుహెచ్ఒ ఆగ్నేయ కార్యాలయం డిజిటల్ ఆరోగ్యం- సార్వత్రిక ఆరోగ్య కవరేజీని ఆఖరి పౌరుని వరకు చేర్చడం అన్న అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును 20-21 మార్చి, 2023 వరకు న్యూఢిల్లీలో నిర్వహిస్తున్నాయి.

కేంద్ర ఆరోగ్య డ కుటుంబ సంక్షేమం, రసాయనాలు డ ఎరువుల శాఖ మంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవీయ అంతర్జాతీయ సదస్సుకు అధ్యక్షత వహిస్తారు. కేంద్ర ఆరోగ్య కార్యదర్శి శ్రీ రాజేష్ భూషణ్, ఆరోగ్య డ కుటుంబ సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ లవ్ అగర్వాల్, ఆగ్నేయాసియా డబ్ల్యుహెచ్ఒ ప్రాంతీయ డైరెక్టర్ డాక్టర్ పూనం ఖేత్రపాల్ సింగ్, డబ్ల్యుహెచ్ ఒ కేంద్రకార్యాలయం డిజిటల్ హెల్త్ డ ఇన్నొవేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ అలైన్ లాబ్రిక్, ఆగ్నేయాసియా డబ్ల్యుహెచ్ఒ ఆరోగ్య వ్యవస్థ విభాగం డైరెక్టర్ మనోజ్ ఝులానీ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

ఈ సదస్సు ప్రపంచ నాయకులను, ఆరోగ్యాభివృద్ధి భాగస్వాములను, ఆరోగ్య విధాన రూపకర్తలను, డిజిటల్ ఆరోగ్య ఆవిష్కర్తలు, ప్రభావశీలురను, విద్యావేత్తలు, ఇతర వాటాదారులను ఒక వేదిక మీదకు తీసుకువస్తుంది.

యుహెచ్‌సి దిశగా పురోగతిని వేగవంతం చేసే లక్ష్యంతో వ్యూహం నుంచి దృష్టిని సభ్య దేశాలలో క్షేత్రస్థాయిలో ప్రభావశీలవైన ఫలితాలను ఉత్పత్తి చేసే కార్యాచరణ ప్రణాళికపై అంతర్జాతీయంగా ఏకాభిప్రాయాన్ని సాధించడం డిజిటల్ ఆరోగ్యంపై అంతర్జాతీయ సదస్సు లక్ష్యం. పిహెచ్‌సి - ఆధారిత, బలమైన ఆరోగ్య వ్యవస్థల నిర్మాణానికి పునాదిగా అనుసంధానిత డిజిటల్ ఆరోగ్య చొరవలను, జోక్యాలను అమలు చేయడాన్ని వేగవంతం చేసేటప్పుడు ఎదురయ్యే సమస్యలను అంతర్జాతీయ సదస్సు పరిష్కరిస్తుంది.

ఇది నైతిక, సురక్షిత, భద్రమైన, విశ్వసనీయ, సమానమైన, సుస్థిరమైన పద్ధతిలో డిజిటల్ ఆరోగ్య పరిష్కారాలను బట్వాడా చేయడం, పంచుకోవడంలో ఉన్న సంభావ్యతను బహిరంగం చేయడంపై దృష్టి కేంద్రీకరిస్తుంది. పారదర్శకత, అందుబాటు, కొలవదగిన, ప్రతిస్పందనీయ, కలిసి పని చేయడం, గోప్యత, భద్రత, విశ్వసనీయత అన్న సూత్రాలను అనుసరించి డిజిటల్ సాంకేతికతలలో పెట్టుబడులు పెట్టడం, అభివృద్ధి చేయడం, పంచుకోవడంపై ఈ సదస్సు దృష్టి పెడుతుంది.

ప్రజా స్థాయిలో డిజిటల్ ఆరోగ్యాన్ని అమలు చేసేందుకు అవసరమైన వ్యూహాత్మక, సాంకేతిక ప్రారంభకులను, సశక్తపరిచేవారిని ఏర్పాటు చేయడానికి ఇది తోడ్పడుతుంది.

ఈ అంతర్జాతీయ సదస్సులో భాగంగా, దిగువన పేర్కొన్న అంశాలపై ఐదు సెషన్లకు రూపకల్పన చేశారుః

డిజిటల్ ఆరోగ్యం- యుహెచ్‌సి కోసం ఒక ఆవశ్యకత/ అనివార్యత

డిజిటల్ ఆరోగ్యం జనాభా స్థాయి - వ్యూహాత్మకంగా సశక్తపరిచేవారు (ఎనేబ్లర్స్)

డిజిటల్ ఆరోగ్యం జనాభా స్థాయి - సాంకేతిక ఎనేబ్లర్లు

యుహెచ్‌సి కోసం ఆవిష్కరణలు

యుహెచ్‌సి కోసం అంతర్జాతీయ డిజిటల్ సామాగ్రి

ప్యానెల్ చర్చలతో పాటు డిజిటల్ పరివర్తనలో సవాళ్ళు, అవకాశాలు, కీలక విజయాంశాలు/ కారకాలపై అంతర్దృష్టి, అనుభవంపై మేధోమథనం చేసే మంత్రివర్గ సెషన్ కూడా ఈ సదస్సులో ఉండనుంది.

సృజనాత్మకత పేరుతో వల్గారిటీని సహించలేం: అనురాగ్ ఠాకూర్

న్యూఢిల్లీ, మార్చి 20:కేంద్ర సమాచార ప్రసార, క్రీడలు మరియు యువజన వ్యవహారాల మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్ నాగ్‌పూర్‌లో విలేకరుల సమావేశంలో ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లో పెరుగుతున్న అశ్లీలత మరియు దుర్భాషల గురించి విలేకరులతో మాట్లాడారు. ఈ అంశంపై ప్రభుత్వ తీవ్రతను వ్యక్తం చేశారు.

శ్రీ అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ " సృజనాత్మకత పేరుతో దుర్భాషలాడటం సహించేది లేదు. ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లలో దుర్వినియోగం మరియు అనభ్యంకరమైన కంటెంట్‌పై పెరుగుతున్న ఫిర్యాదులపై ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. దీనికి సంబంధించి నిబంధనలలో ఏవైనా మార్పులు చేయవలసి వస్తే దానిని పరిగణనలోకి తీసుకునేందుకు మంత్రిత్వ శాఖ సిద్ధంగా ఉంది. ఈ ప్లాట్‌ఫారమ్‌లకు సృజనాత్మకతకు స్వేచ్ఛ ఇవ్వబడింది తప్ప అశ్లీలతకు కాదు. దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోవాల్సి ఉన్నా తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

"ఇప్పటి వరకు ఉన్న ప్రక్రియ ఏమిటంటే అందిన ఫిర్యాదులను నిర్మాత మొదటి స్థాయిలో పరిష్కరించాలి. 90 నుండి 92% ఫిర్యాదులను అవసరమైన మార్పులు చేయడం ద్వారా వారు పరిష్కరిస్తారు. ఫిర్యాదుల పరిష్కారం తదుపరి స్థాయి వారి సంఘం స్థాయిలో ఉంటుంది, ఇక్కడ చాలా ఫిర్యాదులు పరిష్కరించబడతాయి. చివరి స్థాయిలో అది ప్రభుత్వ స్థాయికి వస్తుంది. అక్కడ నిబంధనల ప్రకారం శాఖాపరమైన కమిటీ స్థాయిలో చర్యలు తీసుకుంటారు. అయితే గత కొన్ని రోజులుగా ఫిర్యాదులు పెరగడంతో శాఖ చాలా సీరియస్‌గా తీసుకుంటోంది. ఏదైనా మార్పు చేయాల్సిన అవసరం ఉంటే, మేము దానిని తీవ్రంగా పరిగణించడానికి సిద్ధంగా ఉన్నాము" అని శ్రీ అనురాగ్ ఠాకూర్ స్పష్టం చేశారు.

టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీక్ కేసులో నమ్మలేని నిజాలు: బండి

హైదరాబాద్ మార్చ్ 20 : టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీక్ కేసులో నమ్మలేని నిజాలున్నాయని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. గ్రూప్-1లో బీఆర్ఎస్ నేతల పిల్లలు, బంధువులు క్వాలిఫై అయ్యారని చెప్పారు. ఒకే మండలం నుంచి 50 మందికి పైగా క్వాలిఫై అయ్యారని, ఒక చిన్న గ్రామంలో ఆరుగురు క్వాలిఫై అయ్యారని, దీనికి మంత్రి కేటీఆరేబాధ్యుడని బండి సంజయ్ ఆరోపణలు చేశారు. కేసీఆర్నియమించిన సిట్ విచారణ ఎలా చేయగలదని ఆయన ప్రశ్నించారు. నయూం డైరీ, సినీ తారల డ్రగ్స్ తరహాలోనే పేపర్ లీకేజీ కేసును సిట్‌కు అప్పగించి పక్కదారి పట్టించే కుట్ర జరుగుతోందని బండి సంజయ్ అనుమానం వ్యక్తం చేశారు. సిట్టింగ్ జడ్జి విచారణతోనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు. మంత్రి కేటీఆర్‌ను బర్తరఫ్ చేయాల్సిందేనని, త్వరలో కేటీఆర్ నిర్వాకాన్ని ప్రజల ముందు పెడతామని బండి సంజయ్ తెలిపారు.మరోవైపు ఈ కేసులో రెండవ రోజు పేపర్ లీక్ నిందితుల విచారణ ముగిసింది. 9 మంది నిందితులను 7 గంటల పాటు సైబర్ క్రైమ్ డ సిట్ దర్యాప్తు బృందం విచారించింది. నిందితుల నుండి పలు కీలక విషయాలు రాబట్టింది. వాట్సప్ చాట్‌లో సరికొత్త లింకులు బయటపడ్డాయి. రాజశేఖర్, ప్రవీణ్, రేణుకలను విడివిడిగా విచారించారు. ముగ్గురు నిందితుల వాట్సప్ చాట్‌ని రిట్రీవ్ చేశారు. వాట్సప్ చాటింగ్ ముందు పెట్టి ప్రశ్నల వర్షం కురిపించారు. రాజశేఖర్ చాలామందికి పేపర్లను ఇచ్చినట్లుగా సిట్ గుర్తించింది. ప్రవీణ్, రాజశేఖర్ కలిసి కుట్ర పూరితంగా పేపర్‌ను లీక్ చేసినట్లుగా సిట్ తేల్చింది. రాజశేఖర్, ప్రవీణ్‌ల వ్యక్తిగత కంప్యూటర్ నుంచి డాటాను అధికారులు రిట్రీవ్ చేశారు. రెండు కంప్యూటర్లను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు.గ్రూప్ వన్ పేపర్‌ను చాలామందికి సర్క్యులేట్ చేసినట్లుగా సిట్ అధికారులు గుర్తించారు. ఐదు పేపర్ల సమాచారాన్ని అధికారులు వాట్సాప్‌లో గుర్తించారు.

భద్రాద్రికి బియ్యపు గింజలపై లిఖించిన 1,01,116 శ్రీరామ నామాలను తలంబ్రాల సమర్పణ

భద్రాచలం మార్చ్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఈ నెల 30 న పవిత్ర పుణ్య స్నేత్రమైన భద్రాచలం లో జరుగనున్న శ్రీ రామ నవమి కళ్యాణం కొరకు సూక్ష్మ కళాకారిణి చలువాది మల్లి విష్ణు వందన భద్రాద్రికి బియ్యపు గింజలపై లిఖించిన 1,01,116 శ్రీరామ నామాలను తలంబ్రాల సమర్పించారు.ఈ సందర్భంగా సూక్ష్మ కళాకారిణి చలువాది మల్లి విష్ణు వందన మాట్లాడుతూ శ్రీరామ నామాన్ని విశ్వవ్యాప్తంలో మరింతగా ప్రచారంలో భాగంగా గొప్ప ఆధ్యాత్మిక అనుభూతిని మా కుటుంబ సభ్యులకు అందిందన్నారు. మాకు ఈ రోజు భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో చక్కని దర్శన భాగ్యం కలిగిందని, దీంతోపాటు మరో 36 వేల లిఖించిన శ్రీరామ నామాలను మరో 6 ఆలయాలకు అందచేయనున్నామని తిలిపారు.దీంతో ఇప్పటివరకు 7,52,864 బియ్యపు గింజలపై శ్రీరామ నామాన్ని వ్రాయడం జరిగింది.2016 నుండి నేను తలపెట్టిన ఈ వైభవ కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతిఒక్కరికి నమస్సుమాంజలి తెలిపారు. ముఖ్యంగా ఇందుకు సహకరించిన డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

పోలీసుల నిర్బంధంలో అంగన్వాడీ మహిళలు

అమరావతి, మార్చి 20:అంగన్వాడీ ఆయాలు టీచర్లు సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్త ఉద్యమంలో భాగంగా విజయవాడలో సోమవారం చలో అసెంబ్లీ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనకుండా జిల్లాలో పోలీసులు రైల్వే స్టేషన్లో, ఆర్టీసీ బస్టాండ్ లో అంగన్వాడీలను నిర్బంధించారు. ఆదివారం రాత్రి అంగన్వాడి మహిళలను పోలీస్ స్టేషన్లకు తరలించి వారిని స్టేషన్లోనే రాత్రి నిబంధనలకు విరుద్ధంగా నిర్బంధిస్తున్నారు. విజయవాడకు మేము వెళ్ళమని వారితో వ్రాయించుకొని మరల సోమవారం ఉదయం స్టేషన్ కొచ్చి సంతకం చేయాలని హెచ్చరిస్తున్నారు. ఒప్పుకున్న వారిని ఇంటికి వెల్లనిస్తున్నారు నిరాకరించిన వారిని స్టేషన్లోనే నిర్బంధించారు.

రోడ్డు ప్రమాదంలో.. టెక్ కంపెనీ సీఈవో మృతి

న్యూఢిల్లీ, మార్చి 20:రోడ్డు ప్రమాదంలో ఓ టెక్ కంపెనీ సీఈవో మృతి చెందారు..ముంబై వర్లి ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. దాదర్-మాతుంగా ప్రాంతంలో నివాసం ఉండే రాజలక్ష్మి రామకృష్ణన్ (42) ఓ టెక్ కంపెనీకి సీఈవో. ఆమెకు రోజూ ఉదయం జాగింగ్ చేయడం అలవాటు. తనను తాను ఒక ఫిట్నెస్ ఫ్రీక్ అని చెప్పుకునే రాజలక్ష్మి.. రోజూలాగే మార్నింగ్ వాక్‌కు వెళ్లింది. ఆ సమయంలో అతివేగంగా వచ్చిన టాటా నెక్సాన్ ఈవీ కారు ఆమెను వెనుక నుంచి బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రాజలక్ష్మి అక్కడే కక్కడే ప్రాణాలు కోల్పోయింది. గమ నించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని పరీక్షించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కారు డ్రైవర్ 23 ఏళ్ల సుమేర్ మర్చంట్‌గా గుర్తించి అతడిని అరెస్ట్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు ముంబై పోలీసులు.

ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు మార్గదర్శకులు పట్టభద్రులు -పవన్ కల్యాణ్

అమరావతి, మార్చి 20:అధికారం తలకెక్కిన వైకాపా నేతలకు పట్టభద్రులు తమ ఓటు ద్వారా కనువిప్పు కలిగించారు అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు..

ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు మార్గదర్శకులు పట్టభద్రులు అన్న పవన్.. ఈ ఫలితాలు వైకాపా ప్రభుత్వానికి హెచ్చరికలుగా ఉన్నాయనడంలో ఎటువంటి సందేహం లేదని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను తేటతెల్లం చేశాయని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. .

."అధికారం తలకెక్కిన వైకాపా నేతలకు పట్టభద్రులు తమ ఓటు ద్వారా కనువిప్పు కలిగించారు. సందిగ్ధంలో ఉన్న వారికి ఈ ఎన్నిక ద్వారా పట్టభద్రులు దారి చూపారు. రాష్ట్రాన్ని అధోగతిపాలైస్తున్న తీరుకు పట్టభద్రులు తమ ఓటు ద్వారా నిరసన తెలిపారు.

ఈ ఫలితాలు ప్రజల ఆలోచన ధోరణిని తెలియజేస్తున్నాయి. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఇలాంటి వ్యతిరేక ఫలితమే ఉంటుంది. ప్రజాకంటక పాలనకు వ్యతిరేకంగా ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు" అని పవన్ కల్యాణ్ తెలిపారు. ఏపీ శాసనమండలిలో 3 పట్టభద్రుల స్థానాలకు జరిగిన ఎన్నికల్లో వైకాపా పరాజయంపాలైన విషయం ,. ఉత్తరాంధ్ర, తూర్పు రాయలసీమ, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గాల్లో తెదేపా ఘన విజయం సాధించిన విషయం తెలసిందే.

ప్రధాన మంత్రి మత్స్య సంపద పథకం భారతదేశంలోని మత్స్య రంగంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతోంది

న్యూఢిల్లీ, మార్చి 20:భారత ప్రభుత్వ ఫిషరీస్ డిపార్ట్‌మెంట్, పశు సంవర్ధక మరియు పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ, నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డ్‌తో పాటు కర్ణాటక ప్రభుత్వ ఫిషరీస్ శాఖ, గోవా ప్రభుత్వం, ఇండియన్ కోస్ట్ గార్డ్, ఫిషరీ సర్వే ఆఫ్ ఇండియా మరియు మత్స్యకారుల ప్రతినిధులు 17 మార్చి 2023న గోవాలోని మోర్ముగావ్ పోర్ట్ నుండి ప్రారంభమైన సాగర్ పరిక్రమ నాలుగో దశను నిర్వహించారు. కేంద్ర ఫిషరీస్, పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పర్షోత్తం రూపాలా మరియు మత్స్య శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్.మురుగన్ మరియు డెయిరీ శాఖ మంత్రి మత్స్య శాఖ కార్యదర్శి శ్రీ జతీంద్ర నాథ్ స్వైన్ సమక్షంలో సాగర్ పరిక్రమ దశను ప్రారంభించారు. గోవాలోని మోర్ముగావ్ పోర్ట్ నుండి నాలుగో దశ యాత్ర ఉత్తర కన్నడ తీరం వెంబడి 18 మార్చి 2023న కార్వార్ పోర్ట్ నుండి మజలికి చేరుకుంది. ఆ తర్వాత కర్ణాటక రాష్ట్రం ఉత్తర కన్నడ తీరప్రాంతం వైపు ప్రయాణం కొనసాగింది. సాగర్ పరిక్రమ నాలుగో ఫేజ్ 3 ప్రధాన తీరప్రాంత జిల్లాలైన మజలి, కార్వార్, బెళంబర, మన్‌కి, మురుడేశ్వర్, అల్వె కోడి, మల్పే, ఉచ్చిల, మంగళూరులో మొత్తం 10 స్థానాలను కవర్ చేసింది మరియు ఈరోజు (19 మార్చి 2023) మంగళూరు టౌన్‌హాల్‌లో ముగిసింది. మల్పే హార్బర్, ఉచ్చిల గ్రామం వంటి ఇతర ప్రాంతాలను కవర్ చేస్తుంది. అలాగే మంగళూరు టౌన్‌హాల్ వరకు కొనసాగుతుంది. నాలుగో ఫేజ్ కార్యక్రమం 17 మార్చి 2023న గోవాలోని మోర్ముగావ్ పోర్ట్ నుండి ప్రారంభమైంది మరియు మంగళూరులో 19 మార్చి 2023న ముగిసింది.

సాగర్ పరిక్రమ అనేది తీరప్రాంత సమస్యలు మరియు మత్స్యకారుల సమస్యలను అర్థం చేసుకోవడానికి మత్స్యకారులు మరియు మత్స్యకార రైతులతో ప్రత్యక్ష పరస్పర చర్చకు దారితీసే ప్రభుత్వ సుదూర విధాన వ్యూహాన్ని ప్రతిబింబించే కార్యక్రమం. దీనిని మత్స్యకారులు మరియు ఇతర వాటాదారులు హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నారు. వారు దీనిని మత్స్య రంగంలో తమ అభివృద్ధికి ఒక సాధనంగా చూస్తారు. సాగర్ పరిక్రమ నాలుగో దశ నేటి కార్యక్రమం మల్పే హార్బర్‌లో కేంద్ర మత్స్య, పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పర్షోత్తం రూపాలాకు మత్స్యకారుల ధూమనోధి చెండే, కోటకోరి సింగరిమేళం నృత్యంతో ఘన స్వాగతం పలికారు.

మత్స్యకారులు, చేపల పెంపకందారులు, లబ్ధిదారులు, కోస్ట్‌గార్డులతో వారి జీవనోపాధి, మత్స్యకారుల ఆహార భద్రతకు సంబంధించి కమ్యూనిటీ ఇంటరాక్షన్ కార్యక్రమం కొనసాగింది. ఈ ఇంటరాక్టివ్ సెషన్ ద్వారా మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలిశాయి. ఇది మత్స్య అభివృద్ధిలో సహాయపడుతుంది. మత్స్యకారులు మరియు చేపల పెంపకందారులు పడవలకు డీజిల్ మరియు కిరోసిన్ సరఫరా, ఫిషింగ్ సంబంధిత కార్యకలాపాలకు సబ్సిడీ లేదా ఇంజన్ పడవలు, చేపలు పట్టని మరియు సామాజిక భద్రత అవసరమయ్యే పాత మత్స్యకారులకు అవసరమైన మద్దతు, మత్స్య పారిశ్రామిక జోన్ అభివృద్ధికి అవసరమైన మద్దతు వంటి సమస్యలను లేవనెత్తారు. కర్నాటక తీర ప్రాంతాలలో మొదలైనవి ఇంకా రాబోయే కాలంలో సాగర్ పరిక్రమ వంటి కార్యక్రమాలు, సీ అంబులెన్స్ లభ్యతకు అవసరమైన మద్దతు, మత్స్యకారులు, చేపల పెంపకందారులకు గుర్తింపు ధృవీకరణ పత్రం అందుబాటులో లేని సమస్యలకు సంబంధించిన సమస్యలు, అలాగే అంతర్ రాష్ట్ర సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని లబ్ధిదారులు అభ్యర్థించారు.

మత్స్యకారులు, మత్స్య రైతులు తమ వాస్తవికతలను, అనుభవాలను పంచుకునేందుకు మరియు వారు ఎదుర్కొంటున్న సమస్యలను బయటకు తీయడానికి ఇంటరాక్టివ్ సెషన్ సహాయపడిందని కేంద్ర మత్స్య, పశు సంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పర్షోత్తం రూపాలా హర్షం వ్యక్తం చేశారు.మత్స్య రంగం అభివృద్ధికి కృషి చేయాలి మరియు లబ్ధిదారులు, చేపల పెంపకందారులు డ మత్స్యకారుల కోసం ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన మరియు కెసీసీ వంటి పథకాల అమలు ద్వారా మత్స్య సంపద విలువ గొలుసులోని క్లిష్టమైన అంతరాలను తొలగించడం గురించి వివరంగా మాట్లాడారు.

మల్పే, హార్బర్ కార్యక్రమంలో సుమారు 4000 మంది మత్స్యకారులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పర్షోత్తం రూపాలాకు మత్స్యకార పురుషులు మరియు మహిళలు స్వాగతం పలికారు.

సాగర్ పరిక్రమ ఫేజ్ (ఎ, ఎఎ, ఎఎఎ, ఎఎ) గురించి మాట్లాడిన ఫిషరీస్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ జె. బాలాజీ పరిచయ ప్రసంగం చేశారు. మత్స్యకారులు విన్న తర్వాత సంతోషించారు మరియు దాని ప్రాముఖ్యత మరియు ప్రభావాన్ని తెలియజేయగలరు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పిఎంఎంఎస్‌వై), ఫిషరీస్ అండ్ ఆక్వాకల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఎఫ్ఐడిఎఫ్) వంటి వివిధ పథకాల ద్వారా ఆర్థికాభివృద్ధికి సంబంధించిన అనేక ముఖ్యమైన అంశాలపై ఆయన చర్చించారు.

సరైన మెరైన్ ఫిషింగ్ నిబంధనలు, సముద్ర చేపల ల్యాండింగ్‌లలో సరైన పరిశుభ్రత మరియు పారిశుధ్య నిర్వహణ కోసం దేశంలోని సముద్ర మత్స్య సంపదకు కర్ణాటక మంచి సామర్థ్యాన్ని కలిగి ఉంది. మత్స్య రంగం అభివృద్ధి కోసం తమ సూచనలను పంచుకున్నందుకు మత్స్యకారులు, చేపల పెంపకందారులు, లబ్ధిదారులు, కోస్ట్ గార్డ్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు మరియు సాగర్ పరిక్రమ దశ ఎఎ గుజరాత్ నుండి పశ్చిమ బెంగాల్ వరకు తీరప్రాంతాలను కవర్ చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. కోస్ట్ గార్డ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ ప్రవీణ్ కుమార్ మిశ్రా, అంతర్గతంగా మరియు బాహ్యంగా నౌకల రక్షణ కోసం సముద్ర భద్రత యొక్క లక్ష్యాలను నొక్కి చెప్పారు.

కార్యక్రమంలో ప్రధాన మంత్రి మత్స్య సంపద పథకం, కెసిసి డ స్టేట్ స్కీమ్‌కు సంబంధించిన సర్టిఫికేట్లను ప్రగతిశీల మత్స్యకారులకు, ముఖ్యంగా తీరప్రాంత మత్స్యకారులు, మత్స్యకారులు మరియు చేపల పెంపకందారులు, యువ మత్స్య పారిశ్రామికవేత్తలు మొదలైన వారికి ప్రదానం చేశారు. పిఎంఎంఎస్‌వై పథకం, రాష్ట్ర పథకాలు, ఇ- శ్రామ్,ఎఫ్ఐడిఎఫ్, కెసిసి మొదలైనవి పథకాల విస్తృత ప్రచారం కోసం మత్స్యకారులలో ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, వీడియోలు, జింగిల్స్ ద్వారా డిజిటల్ ప్రచారం ద్వారా ప్రాచుర్యం పొందాయి.

ప్రధాన్ మంత్రి మత్స్య సంపద యోజన (పిఎంఎంఎస్‌వై) పథకం, మత్స్య ఉత్పత్తి మరియు ఉత్పాదకత (లోతట్టు మరియు సముద్ర రెండింటికీ) పెంపుపై ప్రధానం నీలి విప్లవానికి సంబంధించి ఇతర బహుమితీయ కార్యకలాపాల గురించి కేంద్ర మత్స్య, పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమ మంత్రి శ్రీ పర్షోత్తం రూపాలా ప్రసంగించారు. ఇన్‌ఫ్రా డెవలప్‌మెంట్, మార్కెటింగ్, ఎగుమతులు మరియు సంస్థాగత ఏర్పాట్లు మొదలైన వాటితో సహా దాని అనుబంధ కార్యకలాపాలపై వివరించారు. మత్స్యకారులు వారి అనుభవాన్ని పంచుకున్నందుకు మరియు మత్స్య రంగ అభివృద్ధిని పెంపొందించడానికి యంత్రాంగాలను సూచించినందుకు మరియు సమన్వయాన్ని క్రమబద్ధీకరించడానికి కర్ణాటక ప్రభుత్వ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. సముద్ర అంబులెన్స్‌ను ప్రవేశపెట్టడం వల్ల మన మత్స్యకారులకు ఎంతో సహాయకారిగా ఉంటుందని, మన మత్స్య రంగాన్ని ప్రాథమిక రంగంగా పరిగణించవచ్చని ఆయన హైలైట్ చేశారు. ఇంకా, ప్రజలు ముందుకు వచ్చి మత్స్యకారులకు మరియు అనుబంధ కార్యకలాపాలకు కెసిసి ప్రయోజనాలను ఉపయోగించాలని ఆయన అభ్యర్థించారు. పిఎంఎంఎస్‌వై, కెసిసి వంటి పథకాలపై అవగాహన కల్పించడంలో వాలంటీర్లు సహాయం చేయాలని..తద్వారా లబ్ధిదారులు వాటిని సద్వినియోగం చేసుకోవచ్చని చెప్పారు.

రెండవ రోజు కార్యక్రమం యూఎస్‌సిఎల్ మాల్పే, ఉడిపి సందర్శనతో కొనసాగింది. ఇది పిఎంఎంఎస్‌వై నిధులతో మత్స్యకారుల కోసం నౌకలను తయారు చేసే షిప్‌యార్డ్. శ్రీ పర్షోత్తం రూపాలా కొత్త భవన ప్రాంతాన్ని సందర్శించి, ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పిఎంఎంఎస్‌వై) బోట్ల పరిస్థితులు, పిఎంఎంఎస్‌వై ఫండ్ కింద పడవ తయారీ మరియు నిర్మాణం, డీప్ సీ పర్స్ సీనర్, ఫినిష్ ఫిషింగ్ బోట్, యూనిఎన్ఎల్ నిబ్బంది వద్ద నిర్మించబడుతున్న ఎఎస్‌టిడీఎన్ టగ్‌లను పరిశీలించారు. హైడ్రాలిక్ ఫిషరీస్ సన్నాహాలు జరుగుతున్నాయని త్వరలో ప్రారంభమవుతాయని యూఎస్‌సిఎల్ అధికారులు తెలియజేశారు.అనంతరం యూఎస్‌సిఎల్ కార్యక్రమాలు మరియు నిర్వహించాల్సిన పిఎంఎంఎస్‌వై కార్యకలాపాలపై తయారు చేసిన ప్రజెంటేషన్‌ను మంత్రి పరిశీలించారు. యూసిఎస్‌ఎల్ చేపట్టిన కార్యక్రమాలు మరియు పిఎంఎంఎస్‌వై స్కీమ్ కార్యకలాపాల పట్ల శ్రీ పర్షోత్తమ్ రూపాల సంతోషించారు.

పిఎంఎంఎస్‌వై స్కీమ్ కార్యకలాపాలను నిర్వహించడం భారతదేశంలోని మత్స్య రంగంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని ఆయన తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఫిషింగ్ మరియు ఆక్వాకల్చర్‌రు సంబంధించి ఆధునిక మరియు శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా చేపల ఉత్పత్తి మరియు ఉత్పాదకతను పెంచడం దీని లక్ష్యం. ఇది మత్స్యకారులు మరియు చేపల పెంపకందారుల ఆదాయాన్ని పెంచడమే కాకుండా మార్కెట్‌లో చేపల లభ్యతను పెంచుతుంది. ఇది ఆహార భద్రత మరియు పోషకాహారంపై సానుకూల ప్రభావం చూపుతుంది. ఇంకా పిఎంఎంఎస్‌వై పథకం చేపల ఉత్పత్తి మరియు ప్రాసెసింగ్ రెండింటిలోనూ మత్స్య రంగంలో ఉపాధి అవకాశాలను సృష్టించగలదని, దేశ ఆర్థిక వృద్ధి మరియు అభివృద్ధికి తోడ్పడుతుందని ఆయన హైలైట్ చేశారు.

ముందుకు సాగుతూ ఉచ్చిల గ్రామంలో మత్స్యకారులు, లబ్ధిదారులతో వారి జీవనోపాధి, మత్స్యకారుల ఆహార భద్రత గురించి కేంద్ర మత్స్య, పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పర్షోత్తం రూపాలా మాట్లాడారు.

ఈ అద్భుతంగా కొనసాగింది. వివిధ ప్రాంతాల నుండి 10,500 మందికి పైగా ప్రజలు ఈ కార్యక్రమానికి భౌతికంగా హాజరయ్యారు మరియు ఈ కార్యక్రమం యూట్యూబ్ మరియు ఫేస్‌బుక్ వంటి వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో ప్రత్యక్ష ప్రసారం చేయబడింది. దీనిని సుమారు 20,000 మంది వీక్షించారు.

0సాగర్ పరిక్రమ ప్రయాణం దేశ ఆహార భద్రత కోసం సముద్ర మత్స్య వనరుల వినియోగం మరియు తీరప్రాంత మత్స్యకారుల జీవనోపాధి మరియు సముద్ర పర్యావరణ వ్యవస్థల రక్షణ, మత్స్యకారుల సంఘాల అంతరాలను తగ్గించడం మరియు వారి అంచనాల మధ్య స్థిరమైన సమతుల్యతను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించింది. మత్స్యకార గ్రామాల అభివృద్ధి, రాబోయే దశల్లో పర్యావరణ వ్యవస్థ విధానం ద్వారా స్థిరమైన మరియు బాధ్యతాయుతమైన అభివృద్ధిని నిర్ధారించడానికి ఫిషింగ్ హార్బర్‌లు డ ల్యాండింగ్ సెంటర్‌ల వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం మరియు అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమ లక్ష్యం.

ఇమ్రాన్ ఖాన్ సౌధంలో మారణాయుధాలు..

ఇస్లామాబాద్ మార్చ్ 20 : : పాకిస్థాన్ మాజీ ప్రధాని, పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ చీఫ్ ఇమ్రాన్ ఖాన్ సౌధంలో పలు మారణాయుధాలను పోలీసులు స్వాధీం చేసుకున్నారు. ఏకే-47 రైఫిళ్లు, పెట్రోల్ బాంబులు ఇందులో ఉన్నట్టు భద్రతా బలగాలు తెలిపాయి. 16 ఏకే-47 రైఫిళ్లు, పేలుడు పదార్థాలను శనివారంనాడు స్వాధీనం చేసుకున్నట్టు పంజాబ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ డాక్టర్ ఉస్మాన్ అన్వర్ తెలిపారు. పట్టుబడిన మారణాయుధాలను మీడియా ముందు ఆయన ప్రదర్శించారు. జమాన్ పార్క్ నుంచి పెట్రోల్ బాంబులు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. కాగా, ఖాన్ నివాసంలో పట్టుబడిన ఆయుధాలకు చట్టబద్ధత (లైసెన్స్) ఉందా అనే విషయాన్ని నిర్ధారించాల్సి ఉందని, ఖాన్ నివాసానికి చేరకుండా ఏర్పాటు చేసిన షిప్పింగ్ కంటైనర్లను తొలగిస్తున్నామని ఐజీ ఉస్మాన్ అన్వర్ తెలిపారు.

ఇమ్రాన్ ఉద్దేశం ఏమిటి?

ఇమ్రాన్ నివాసంలో పెద్దఎత్తున మారణాయుధాలు లభించడంతో ఆయన రాజకీయ ఉద్దేశాలపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వంపై యుద్ధాన్ని ప్రకటించే ఆలోచన ఆయనకు ఉందన్న ఆలోచనకు బలం చేకూరుతోందని అనుమానిస్తున్నారు. ఇమ్రాన్ నివాసంలోనే కాకుండా, ఆయన రాజకీయ కేంద్రమైన ఖైబర్ పఖ్తుంఖ్వాలోనూ భారీగా ఆయుధాలు పట్టుబడ్డాయి. మరోవైపు, చట్టాన్ని ధిక్కరించినందుకు 60 మందికి పైగా ఇమ్రాన్ ఖాన్ మద్దతుదారులను అరెస్టు చేసిన పాకిస్థాన్ మీడియా ప్రకటించింది. లాహోర్‌లో 144 సెక్షన్ అమలు చేస్తుండటంతో పాటు, ఇమ్రాన్ నివాసాన్ని వీడి వెళ్లిపోవాల్సిందిగా ఖాన్ మద్దతుదారులను పోలీసులు కోరుతున్నారు.

పదివేల మందితో ముట్టడి?

తోషాఖానా కేసులో విచారణకు హాజరయ్యేందుకు ఇమ్రాన్ ఖాన్ శనివారంనాడు లాహోర్ నుంచి ఇస్లామాబాద్ బయలుదేరగానే సుమారు 10 వేల మంది పోలీసులు లాహోర్ జమాన్ పార్క్‌లోని ఆయన ఇంటిపైకి దూసుకు వెళ్లారు. మద్దతుదారుల క్యాంపులు, బారికేడ్లు తొలగించి, కార్యకర్తలను చెదరగొట్టి, పలువురిని అరెస్టుచేశారు. ఇరుపక్షాల తోపులాటంలో పోలీసులు సహా అనేక మంది గాయపడ్డారు. ఇమ్రాన్ నివాసంలో సోదాలు నిర్వహించాలని యాంటీ టెర్రరిజం కోర్టు వారెంట్లు జారీ చేయడంతోనే తాము ఆయన ఇంట్లోకి ప్రవేశించామని పోలీసులు చెబుతుండగా, తాను ఇంట్లో లేని సమయంలో ఏ చట్ట ప్రకారం పోలీసులు తన నివాసంపై దాడి చేశారంటూ ఇమ్రాన్ ఓ ట్వీట్‌లో ప్రశ్నించారు.

మాలేలో జరిగిన భారత్-మాల్దీవుల 4వ రక్షణ రంగ సహకార చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 20:భారత్-మాల్దీవుల 4వ రక్షణ రంగ సహకార చర్చలను (డీసీడీ) మార్చి 19, 2023న మాలేలో నిర్వహించాయి. భారత రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ గిరిధర్ అరమణె, మాల్దీవుల ఆఫ్ డిఫెన్స్ ఫోర్స్ మేజర్ జనరల్ అబ్దుల్లా షమాల్ ఆధ్వర్యంలో చర్చలు జరిగాయి.

రెండు దేశాల మధ్య అత్యున్నత స్థాయిలో పరస్పర సహకారం పెంపొందించుకునే చర్య ఇది. ఈ చర్చలకు రెండు దేశాలు ప్రాముఖ్యత ఇవ్వడం ద్వారా, రెండు దేశాల సాయుధ బలగాల మధ్య సంబంధాలను భవిష్యత్తులోనూ ముందుకు తీసుకెళ్లే ఉద్దేశం ఇక్కడ స్పష్టమైంది. ప్రస్తుతం కొనసాగుతున్న ద్వైపాక్షిక రక్షణ సహకార కార్యకలాపాలను చర్చల సందర్భంగా ఇరు దేశాల అధికారులు సమీక్షించారు, పెరుగుతున్న సహకారంపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ద్వైపాక్షిక యుద్ధ విన్యాసాల మీద కూడా చర్చ జరిగింది, విన్యాసాల సంక్లిష్టతను పెంచడానికి రెండు దేశాలు అంగీకరించాయి.

భారతదేశం, మాల్దీవుల సాయుధ దళాలు బహుళాంశాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించుకుంటూ ఉన్నాయి, పెరిగిన స్నేహబంధం ద్వైపాక్షిక సంబంధాల భవిష్యత్తుకు సానుకూల సంకేతం. చర్చలు సఫలం కావడం పట్ల మేజర్ జనరల్ అబ్దుల్లా షమాల్, అతని బృందానికి శ్రీ గిరిధర్ అరమణె కృతజ్ఞతలు తెలిపారు. 4వ డీసీడీలో కుదిరిన ఉమ్మడి అవగాహన ఆధారంగా భారతదేశం నిరంతర స్నేహబంధం కోసం ఎదురుచూస్తోందని పేర్కొన్నారు.

మాల్దీవుల పర్యటన సందర్భంగా, ఆ దేశ రక్షణ శాఖ మంత్రి శ్రీమతి మరియా అహ్మద్ దీదీ, విదేశాంగ మంత్రి అబ్దుల్లా షాహిద్‌తోనూ అమరణె సమావేశం అయ్యారు.

స్వతంత్ర సమరయోధుడి పట్ల ఇంత నిర్లక్ష్యమా

- ప్రజావాణిలో ఆర్డీవో నాగేష్‌ను నిలదీసిన న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్

సంగారెడ్డి మార్చ్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్): సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ప్రజా సమస్యలను పరిష్కరించే వేదికను ఆశ్రయించిన ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగలయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ఆర్డీవో నాగేష్ ను నిలదీశారు.ధర్మ పోరాటంలో భాగంగా స్వతంత్ర సమరయోధుడి పది ఎకరాల భూ సమస్యను పరిష్కరించడంలో ప్రజావాణి వేదిక అధికారులైన సంగారెడ్డి జిల్లా ఆర్డీవో నాగేష్ గారితో మాట్లాడుతూ స్వాతంత్రం సాధించుకొని 75 సంవత్సరాలు గడిచినా కూడా స్వతంత్ర సమరయోధుడికి కేటాయించిన పది ఎకరాల భూమి కబ్జా పట్టా పాస్ బుక్కులు ఇవ్వడంలో సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ కలెక్టర్ కార్యాలయం నిర్లక్ష్యం వహించడం పట్ల మండిపడ్డారు. అదేవిధంగా ఇకపై ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన మరో స్వతంత్ర ఉద్యమ బాటలో , ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగలయ్య గౌడ్ ఆశయాల స్ఫూర్తితో ఉద్రిక్తంగా రాష్ట్రవ్యాప్తంగా , దేశవ్యాప్తంగా స్వతంత్ర ఉద్యమ ఆందోళనలు చేపడుతామని దేనికైనా సిద్ధమే అని హెచ్చరించారు. ఇట్టి విషయంలో దయచేసి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శరత్ ప్రత్యేకమైన చొరవ తీసుకొని సమస్యను వెంటనే పరిష్కరించాలని సత్యనారాయణ గౌడ్ . మీడియా మిత్రుల సమక్షంలో ప్రజావాణి సమక్షంలో ప్రజావాణి అధికారులను డిమాండ్ చేసారు

వైసీపీ నేతలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోన్న పట్టభద్రులిచ్చిన తీర్పు

అమరావతి మార్చ్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: పట్టభద్రులిచ్చిన తీర్పు వైసీపీ నేతలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోందా..? అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న వైసీపీ నేతల గుసగుసలన్నీ ఎమ్మెల్సీ ఎన్నికలపైనే ఎందుకు జరిగాయి? అసెంబ్లీకి వచ్చిన సీఎం జగన్ తన చాంబర్‌లోనే ఎక్కువ సమయం గడపడానికి కారణం ఏమిటి? ఢిల్లీ (పర్యటన ముగించుకుని ఏపీకి వచ్చిన సీఎం జగన్ తన చాంబర్‌లోనే ఎక్కువ సమయం గడిపారు. ఎమ్మెల్యేలు, మంత్రులు అసెంబ్లీ లో కంటే లాబీల్లోనే ఎక్కువ సమయం గడిపారు. తొమ్మిది ఉమ్మడి జిల్లాలు, 108 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏడు లక్షల మంది ఓటర్లతో జరిగిన ఈ ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు రావటాన్ని అధికార పార్టీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. అధికారాన్ని ఉపయోగించుకోవడం.. దొంగ ఓట్లు పోల్ చేయించుకోవడం.. ప్రలోభాలకు గురిచేసినప్పటికీ పట్టభద్రులు తమకు వ్యతిరేకంగా ఓటు వేయడంతో అర్థంకాని పరిస్థితుల్లోకి వైసీపీ నేతలు జారిపో యారు. అయితే జగన్ మాత్రం ఐప్యాక్ ప్రతినిధులతో సమావేశమైనట్లు తెలుస్తోంది. కార్యనిర్వాహక కాపిటల్ అని చెప్పుతున్న విశాఖలో.. న్యాయ రాజధానిగా చెబుతున్న కర్నూలు లో సైకిల్ జోరుకు ఫ్యాన్ రెక్కలు విరిగిపోయాయి. తమ కంచుకోటలని విర్రవీగే ఏ నియోజకవర్గాల్లోనూ అధికారపార్టీ తన ఆధిపత్యాన్ని నిరూపించు కోలేకపోయింది. దీంతో పంక పార్టీలో పూర్తి నైరాశ్యం ఏర్పడింది. అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండడంతో తొమ్మిది ఉమ్మడి జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు.. మంత్రులు ఈ ఫలితాలపైనే చర్చించుకుంటున్నారు. కొంత మంది మంత్రులు తమ జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలను సచివాలయం లోనే తమ ఛాంబర్‌లోకి పిలిపించుకుని లంచ్ తింటూ మంతనాలు జరిపారు. జగన్ శుక్రవారం ఢిల్లీ వెళ్లి సాయంత్రం తిరిగి వచ్చారు. శనివారం సీఎం అసెంబ్లీకి వచ్చారు. సభ జరుగుతున్నప్పటికీ ఎక్కువ సమయం ఛాంబర్‌లోనే గడిపారు. స్థానిక సంస్థలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్సీలు నర్తు రామారావు, పర్వతనేని చంద్రశేఖర్ రెడ్డి, కౌరు శ్రీనివాస్, వంక రవీంద్రనాథ్ ఆయా జిల్లాల ఎమ్మెల్యే లు ముఖ్యమంత్రి వద్దకు తీసుకువచ్చి ఫొటోలు తీయించుకున్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై ఐప్యాక్ ప్రతినిధులతో జగన్ చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఏపీలో ఏడు నుంచి ఎనిమిది లక్షల మంది ఓటర్లు పాల్గొన్నారు. ఎన్నికల్లో ఓటమిపై జగన్ ఆరా తీశారు. ప్రభుత్వంపై వ్యతిరేకతా.. లేక స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులపై వ్యతిరేకత ఉందా అనే అంశంపై జగన్ అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థుల ఎంపికలో లోపాలున్నాయని , కొంతమంది ఎమ్మెల్యేలు చెబుతుం డగా కొంతమంది మాత్రం ప్రభు త్వంపై వ్యతిరేకతే ఈ పరాజయానికి కారణమని బహిరంగానే చెబుతున్నారు. ఏపీలో గుంటూరు, కృష్ణా, ఉమ్మడి గోదావరి జిల్లాల్లో మాత్రమే పట్టభద్రుల ఎన్నికలు జరగలేదు. మిగిలిన పట్టభద్రులంతా ఎన్నికల్లో పాల్గొన్నారన్న విషయాన్ని మర్చిపోవద్దని మాజీ మంత్రి ఒకరు విశ్లేషించారు. అందరు ఓటర్లనూ పట్టభద్రులు ప్రభావితం చేస్తారని అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఏపీలో ఒక రకమైన భయంతో ప్రజలున్నారని, మాట్లాడేందుకు స్వేచ్ఛలేకపోవడం.. ఎడాపెడా పెడుతున్న కేసులు, పెరిగిన చార్జీలు, పన్నులు, ధరల భారం, ఉద్యోగాలు లేకపోవడం, ఉద్యోగుల్లో అసంతృప్తి, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేవనే ఆందోళన వారిని వెంటాడిందని అధికారపార్టీకి చెందిన ఓ ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు.వీటి ప్రభావమే ఎన్నికల్లో కనిపించిందని వివరించారు. ఐప్యాక్ బృందం జగన్‌కు ఏ నివేదిక ఇచ్చినా క్షేత్ర స్థాయిలో ఇవేనని అందరూ అంటున్నారు. రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతినడం, నిర్మాణరంగం కుదేలయిన ప్రభావం కూడా అనేక వర్గాలపై చూపిస్తుందని అంటున్నారు. రాయలసీమ లో తమ పార్టీకి ఎదురైన ఫలితాలు జీర్ణించుకోలేని పరిస్థితుల్లో ఉన్నాయని కూడా ఆ ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. కార్యనిర్వాహక రాజధాని అంటే ఉత్తరాంధ్ర ప్రజలు నమ్మలేదు. న్యాయ రాజధాని అంటే రాయలసీమ వాళ్లు తిరస్కరించారు. అమరావతి పోయిందని కోస్తావాళ్లు కోపంగా ఉన్నారు. ఇక తమకు ఎవరు ఓటు వేస్తారని అధికార పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్యీ నవ్వుతూ సమాధానమిచ్చారు. పార్టీలో ఇకపై ఈ అంశాలపై పోస్టుమార్టం జరుగకపోతే భవిష్యత్తులో భారీగా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వైసీపీ సీరియర్ నేత అన్నారు. కొందమంది నేతలు జగన్ వద్ద వాస్తవాలు దాస్తున్నారని అందుకే ఈ పరిస్థితులు వచ్చాయని ఆ సీనియర్ నేత చెప్పుకొచ్చారు. ఒకసారి వ్యతిరేకత మొదలైతే.. అది ఆగకపోగా పాతకస్తాయికి చేరుతుందనే విషయాన్ని ఇప్పటికైనా తమ నేతలు తెలుసుకోవాలని వైసీపీ ఎమ్మెల్యేలు సూచించారు.

ఆహ్వానము

వికాస వేదిక సాహిత్య సంస్థ - ఖమ్మం ఆధ్వర్యంలో ఉగాది - 2023 కవి సమ్మేళనం, నల్ల కృష్ణమూర్తి గారి "స్ఫూర్తిస్వరాలు" వున్నత ఆవిష్కరణ, శైలజా శ్రీనివాస్ గార్ల తిరునగరి పురుషోత్తం, యడవల్లి పురుషోత్తం గార్ల మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఉగాది విశిష్ట సాహిత్య పురస్కారాలు-2023.కావున కవులకు, సాహిత్యాభిమానులకు ఇదే మా హృదయపూర్వక ఆహ్వానము.

తేది : 22-03-2023 మధ్యాహ్నం 1 గంటలకు
వేదిక : హర్షిణి డవలపర్స్ కార్యాలయం, ఖమ్మం -3 (ఎఫ్.సి.ఐ. బైపాస్ రోడ్, సమ్మక్క - సారలమ్మ ద్వారము కింద నుండి)

ఆహ్వానము : కొంపెల్లి రామయ్యగారు
సభాధ్యక్షులు : గౌ॥ శ్రీ సాదనాల వేంకటస్వామినాయుడు గారు
సినీ గేయ రచయిత, నంది బహుమతి గ్రహీత

విశిష్ట అతిథులు : గౌ॥ శ్రీ తోటపల్లి సృజన్ కుమార్ గారు, యువ ఇంజనీర్, బిల్డర్ సంస్థ - సి.యం.డి.
డా॥ గౌ॥ శ్రీమతి వెల్లుల విజేత గారు, ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణ అధికారిణి
గౌ॥ శ్రీ పారుపల్లి సురేష్‌గారు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ గ్ర

అత్యంత భక్తి శ్రద్ధలతో కొమరవెల్లి మల్లన్న అగ్నిగుండాల

- జిల్లా అడిషనల్ కలెక్టర్‌తో వేలాడిగా సహా తరలి వచ్చిన భక్తులు

సిద్దిపేట మార్చ్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):సిద్దిపేట జిల్లాలోని కొమరవెల్లి మల్లన్న క్షేత్రంలో ఆదివారం రాత్రి అత్యంత భక్తి శ్రద్ధలతో ఆలయ వర్గాలు అగ్నిగుండాల కార్యక్రమాన్ని నిర్వహించారు.

అగ్నిగుండాల కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలలు నుండి భారీగా భక్తులుహాజరయ్యారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి సైతం అగ్నిగుండాల కార్యక్రమంలో పాల్గొని అగ్నిగుండం దాటి తన భక్తిని చాటుకున్నారు.

కొమురవెల్లి మల్లికార్జునస్వామి క్షేత్రంఆదివారం భక్తులతో కిక్కిరిసింది. చివరి ఆదివారం, అగ్ని గుండాల సందర్భంగా 35 వేలకు పైగా భక్తులు తరలివచ్చినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. డిసెంబర్‌లో ప్రారంభమైన మల్లికార్జునుడి బ్రహ్మోత్సవాలు ఈ ఏడాది 9 వారాల పాటు కొనసాగాయి. శనివారం నుంచే భక్తులు స్వామి వారి క్షేత్రానికి చేరుకున్నారు. ఆదివారం వేకువజాము నుంచే భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి స్వామి వారి దర్శనం కోసం క్యూలైన్లలో గంటల పాటు వేచి ఉన్నారు. స్వామి వారి దర్శనానికి 3 నుంచి 5 గంటల సమయం పట్టింది.భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం, అర్చనలు, చిలుక పట్నం, నజరు పట్నం, మహామండప పట్నాలు వేయించి మొక్కులు తీర్చుకున్నారు. మరికొంత మంది భక్తులు తలనీలాలు సమర్పించి, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టి కోరికలు తీర్చాలని స్వామి వారిని వేడుకున్నారు. గుట్టపై భాగంలో ఉన్న ఎల్లమ్మకు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం క్షేత్రంలో కుటుంబ సభ్యులతో పాటు షాపింగ్ చేసి, బొమ్మలు, స్వామి వారి చరిత్ర, ప్రసాదాలను కొనుగోలు చేశారు. స్వామి బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించే అగ్నిగుండాల కార్యక్రమాన్ని కనులారా వీక్షించేందుకు మల్లన్నక్షేత్రానికి తరలివచ్చిన భక్తులు క్షేత్రంలో వేచి ఉన్నారు.పాలక మండలి చైర్మన్ గీస భిక్షపతి, ఈవో ఏ.బాలాజీ, ధర్మకర్తలు నర్ర రఘువీరారెడ్డి, కొంగరి గిరిధర్, పచ్చిమడ్ల సిద్దిరాములు, కందుకూరి సిద్ధిలింగం, చెట్కూరి తిరుపతి, ఏఈవో వైరాగ్యం అంజయ్య, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, పర్యవేక్షకులు నీల శేఖర్, శ్రీనివాస్‌శర్మ, సిబ్బంది, అర్చకులు, ఒగ్గు పూజారులు సేవలందించారు. అడిషనల్ డీసీపీ మహేందర్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ ఏసీపీ సతీశ్, చేర్యాల సీఐ సత్యనారాయణరెడ్డి, చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు ఎస్సైలు భాస్కర్‌రెడ్డి, చంద్రమోహన్, నారాయణ బందోబస్తు నిర్వహించారు. కాగా, వరంగల్ నగరంలోని కొత్తవాడకు చెందిన కుమారస్వామి అనే భక్తుడు స్వామి వారికి 450 గ్రాములు వెండి కిరీటాన్ని మొక్కు రూపంలో సమర్పించాడు

మధుమేహ రోగులకు ప్రత్యేక ఆహార ప్రణాళిక అవసరం

హైదరాబాద్, మార్చి 20:మధుమేహంతో బాధపడుతున్నరోగులకు వ్యాధిని నియంత్రించడంలో సహాయపడే ప్రత్యేక ఆహార ప్రణాళిక అవసరం. ప్రపంచ వ్యాప్తంగా మధుమేహం ఒక ప్రధాన ఆరోగ్య సమస్య. భారతదేశంలో 77 మిలియన్ల కంటే ఎక్కువ మంది మధుమేహంతో బాధపడుతున్నారు. డేటా ప్రకారం ఈ సంఖ్య 2045 నాటికి 135 మిలియన్లకు చేరుకుంటుంది. డయాబెటిస్ ప్రాబల్యం నాటకీయ పెరుగుదల ఎక్కువగా జనాభా, సామాజిక ఆర్థిక, పోషక కారకాలలో వేగ వంతమైన మార్పుల మూలంగా అని చెప్పవచ్చు. దీంతో పాటు, ప్రధానంగా నిశ్చల జీవనశైలి ఊబకాయం, ఇతర ఆహార సంబంధిత నాన్‌కమ్యూనికబుల్ వ్యాధుల పెరుగుదలకు దారితీసింది. ఈ పరిస్థితిని ఎలా నిర్వహించాలనే దాని గురించి అబాట్ న్యూట్రిషన్ బిజినెస్ మెడికల్ అఫైర్స్ హెడ్ డాక్టర్ ఇర్ఫాన్ షేక్ మాట్లాడుతూ? డయాబెటిస్ అనేది దీర్ఘకాలిక వ్యాధి, దీనిపై శ్రద్ధ అవసరమన్నారు. రోగనిర్ధారణ చేయకపోతే, కాలక్రమేణా, పెరిగిన గ్లూకోజ్ స్థాయిలు గుండె జబ్బులు, దృష్టి నష్టం, మూత్రపిండాల రుగ్మతలు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయన్నారు. జీవనశైలి నిర్వహణ వంటి ప్రారంభ జోక్యాలు మధుమేహాన్ని నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అబాట్, వివిధ కార్యక్రమాల ద్వారా మధుమేహం గురించి మరింత అవగాహన కల్పించేందుకు, ఆ పరిస్థితిని నిర్వహించడానికి సరైన పోషకాహారం అవసరాన్ని చాటేలా అవగాహన పెంచడానికి కట్టుబడి ఉందన్నారు.

జోస్లిన్ డయాబెటిస్ సెంటర్‌లోని ఇన్‌పేషెంట్ డయాబెటిస్ ప్రోగ్రామ్ డైరెక్టర్, ఒబేసిటీ క్లినికల్ ప్రోగ్రామ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఒసామా హమ్డీ మాట్లాడుతూ? ఆరోగ్యకరమైన ఆహారంలోకి మారినప్పుడు, దశాబ్దాలుగా కొనసాగిస్తూ వచ్చిన ఆహారపు అలవాట్లను వదిలివేయడాన్ని మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో సాధారణంగా గమనిం చవచ్చన్నారు. దీని అర్థం 38శాతం కంటే తక్కువ కట్టుబడి ఉండే రేటన్నారు. అందువల్ల, ట్రాన్స్ కల్చరల్ డయాబెటిస్ న్యూ ట్రిషన్ అల్గోరిథం (టీడీఎన్ఏ) అనేది జీవనశైలి సిఫార్సుల అమలును ప్రోత్సహించడానికి, ప్రీడయాబెటిస్, టీ2డీ రోగుల్లో వ్యాధి-సంబంధిత ఫలితాలను మెరుగు పరచడానికి ఉద్దేశించిన ఒక చికిత్సా సాధనమన్నారు. తనకు కావాల్సినంత తినడం, బరువు తగ్గడం, గ్లైసెమిక్ నియంత్రణ నిర్వహణలలో ఇది రోగికి తోడ్పడుతుందన్నారు.

శ్రీలంక మంత్రులతో ద్వైపాక్షిక చర్చలు జరిపిన కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ తోమర్

న్యూఢిల్లీ, మార్చి 20:ప్రపంచ చిరుధాన్యాల (శ్రీ అన్న) సదస్సులో పాల్గొన్న వివిధ దేశాలకు చెందిన వ్యవసాయ శాఖ మంత్రులతో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ ఈరోజు ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. సదస్సులో భాగంగా ఐక్యరాజ్య సమితి ప్రపంచ ఆహార కార్యక్రమం అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం (ఎజఓ) కింద శ్రీ అన్నను ప్రోత్సహించే లక్ష్యంతో భారతదేశం నిర్వహిస్తున్న ప్రపంచ సదస్సులో పాల్గొన్న వివిధ దేశాలకు చెందిన మంత్రులకు శ్రీ తోమర్ కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ శ్రీ అన్నం, శ్రీ అన్నం వంటకాలు, విలువ ఆధారిత ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు, ఆదరణ లభించేలా చూడాలన్న లక్ష్యంతో అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. వివిధ దేశాలతో భారత్ వ్యవసాయ సంబంధాలను మరింత బలోపేతం కావాలని ఆయన ఆకాంక్షించారు.

గయానా అధ్యక్షుడు డాక్టర్ మహమ్మద్ ఇర్ఫాన్ అలీ మరియు ఉపాధ్యక్షుడు భరత్ జగదేవ్‌ల భారత పర్యటనను గయానా వ్యవసాయ మంత్రి శ్రీ జుల్ఫికర్ ముస్తఫా తో జరిగిన సమావేశంలో కేంద్ర మంత్రి శ్రీ తోమర్ ప్రస్తావించారు. రెండు దేశాల మధ్య పరస్పర సహకారానికి వ్యవసాయం రంగం ముఖ్యమైన రంగంగా ఉంటుందన్నారు. భారతదేశం-గయానా దేశాల మధ్య సంబంధాలు స్థిరమైన పురోగతి సాధించడం పట్ల మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. రెండు దేశాల మధ్య వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలలో మరింత సహకారం ఉండాలన్నారు. భారీగా ముడి చమురు నిక్షేపాలు గుర్తించిన గయానా దేశాన్ని మంత్రి అభినందించారు. ఒక ప్రధాన ఇంధన ఎగుమతిదారుగా గయానా అభివృద్ధి నిక్షేపాలు సహకరిస్తాయని మంత్రి పేర్కొన్నారు. ముడి చమురు నిక్షేపాలు గయానా దేశ ప్రజల జీవన స్థితిగతులు మారుస్తాయని శ్రీ తోమర్ అన్నారు. వ్యవసాయం వ్యవసాయ-ప్రాసెసింగ్ పరిశ్రమల రంగంలో భారతదేశం గయానా మరింత సహకారం అందించుకోవడానికి అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు.

గయానాలో విస్తారమైన వ్యవసాయ యోగ్యమైన భూమి, నీటి లభ్యత ఉందని భారతదేశం సాంకేతిక, నైపుణ్యం మరియు నైపుణ్యం కలిగిన మానవ వనరులు కలిగి ఉందన్నారు.

రెండు దేశాలు ఒకదానికొకటి సహకరించుకుంటూ పరస్పరం ప్రయోజనం పొందడానికి అనువైన పరిస్థితి ఉందన్నారు. గయానాలో వ్యవసాయం, అనుబంధ రంగాల అభివృద్ధిలో తన నైపుణ్యం, అనుభవాన్ని అందించడానికి భారతదేశం సిద్ధంగా ఉందని, దీనికోసం త్వరలో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటామని శ్రీ తోమర్ అన్నారు. గయానా షుగర్ కార్పొరేషన్ నిర్వహణకుసహకరించి, గయానాలోని షుగర్ ఎస్టేట్‌లు/ప్లాంట్‌లను పునరుద్ధరించడానికి మూడు సంవత్సరాల పాటు భారతదేశం నుండి ఇద్దరు ఐటీఈసీ నిపుణులను నియమించాలని గయానా చేసిన అభ్యర్థనను వీలైనంత త్వరగా పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

సురినామ్ వ్యవసాయ మంత్రి శ్రీ పర్మానంద్ ప్రహ్లాద్ సెవ్లియన్‌తో జరిగిన సమావేశంలో శ్రీ తోమర్ భారతదేశం, సురినామ్ దేశాలు 150 సంవత్సరాల నుంచి సంబంధాలు ఉన్నాయన్నారు. రెండు దేశాల మధ్య సాంస్కృతిక, ప్రజల మధ్య ఉన్న స్నేహపూర్వక సంబంధాల వల్ల మైత్రి మరింత బలపడిందన్నారు. సురినామ్‌కు భారతీయులు వచ్చి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న వేడుకలు విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు, 2023 జనవరిలో జరిగిన సురినామ్ అధ్యక్షుడు సంతోఖి భారతదేశ పర్యటనతో రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను కొత్త శిఖరాలకు తీసుకెళ్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సురినామ్‌లో హిందీ పెద్ద ఎత్తున మాట్లాడతారని శ్రీ తోమర్ గుర్తు చేశారు.సురినామ్ కూడా భారతదేశం తరహాలో బహుళజాతి భిన్నత్వం కలిగిన దేశంగా గుర్తింపు పొందిందన్నారు. దేశ ప్రజలు శాంతి, సామరస్యంతో జీవిస్తున్నారు. వ్యవసాయంపై జాయింట్ వర్కింగ్ గ్రూప్ రెండో సమావేశంలో కుదిరిన అవగాహన మేరకు 5 సంవత్సరాల (2023-27) పాటు అమలులో ఉండే సంయుక్త కార్యాచరణ ప్రణాళిక ముసాయిదా త్వరలో సిద్ధమవుతుందని శ్రీ తోమర్ అన్నారు. సురినామ్ నుంచి భారతదేశానికి కలప ఎగుమతి సౌకర్యాన్ని కల్పిస్తామని చెప్పారు. 2021-22లో భారతదేశం నుంచి సురినామ్‌కు జూఆ 4.34 మిలియన్ అమెరికా డాల్లర్ల విలువ చేసే వ్యవసాయ సంబంధిత వస్తువుల ఎగుమతులు జరిగాయన్నారు. రెండు దేశాల మధ్య వాణిజ్యం ముఖ్యంగా వ్యవసాయ-ఆహార ప్రాసెసింగ్‌లో వాణిజ్యం పెట్టుబడి అవకాశాలు పెంచడానికి మరిన్ని అవకాశాలు ఉన్నాయన్నారు. సురినామ్‌కు అవసరమైన సాంకేతిక సహాయాన్ని అందించడానికి, సామర్థ్య నిర్మాణానికి మరియు మానవ వనరుల నైపుణ్య అభివృద్ధికి తోడ్పడటానికి భారతదేశం కట్టుబడి ఉందన్నారు.రెండు దేశాలను స్వావలంబన దేశాలు గా మార్చడానికి , దిగుమతి చేసుకున్న ధాన్యాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి శ్రీ అన్న ఆదర్శవంతమైన పరిష్కార మార్గంగా ఉంటుందని శ్రీ తోమర్ అన్నారు. సురినామ్ ముందుకు వస్తే వ్యవసాయ సహకార ప్రాజెక్టులను ప్రారంభించడానికి భారతదేశం సిద్ధంగా ఉందన్నారు. సురినామ్‌లో శ్రీ అన్న సాగు కోసం అధ్యయనాలు నిర్వహించడానికి ఇండియన్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్ (ఎఇఅ) ప్రోగ్రామ్‌ల క్రింద వ్యవసాయ శాస్త్రవేత్తలను నియమించవచ్చు.

జాంబియా వ్యవసాయ మంత్రి శ్రీ రూబెన్ మతోలో ఫిరీ తో జరిగిన సమావేశంలో కేంద్ర మంత్రి తోమర్ మాట్లాడుతూ భారత్, జాంబియా మధ్య చాలా కాలంగా సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. జాంబియా స్వాతంత్ర్య పోరాట నాయకులు భారతదేశ స్వాతంత్ర్య పోరాట నాయకుల నుంచి, ముఖ్యంగా మహాత్మా గాంధీ నుంచి ప్రేరణ పొందారు. గాంధీజీ జాంబియా నాయకులు యువ తరానికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. భారతదేశం అందిస్తున్న అభివృద్ధి సహకార కార్యక్రమం నుంచి ప్రయోజనం పొందిన కొన్ని ఆఫ్రికా దేశాల్లో జాంబియా ఒకటని అన్నారు. ఇండియా -ఆఫ్రికా ఫోరమ్ సమ్మిట్ (ఎంతఊ) కింద భారతదేశం వివిధ ఉన్నత విద్యా కోర్సులు, ఇండియన్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్ శిక్షణ కోసం స్కాలర్‌షిప్‌లను అందిస్తున్నదన్నారు. ఎగ్జిమ్ బ్యాంక్ క్రెడిట్, రైల్వే వ్యాగన్‌లు,వరద సహాయ నిధి లైన్ ఆఫ్ క్రెడిట్‌తో పాటు ప్రత్యేక సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలను అందిస్తుంది. సహజ వనరులు కలిగి ఉన్న జాంబియాలో వివిధ రంగాల్లో భారతీయ పెట్టుబడులకు ముఖ్యమైన గమ్యస్థానంగా మారింది. జాంబియాలో వి 5 బిలియన్లకు పైగా భారతదేశం పెట్టుబడులు పెట్టింది. భారతదేశం, జాంబియా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం క్రమంగా పెరుగుతోంది. ఇటీవలి కాలంలో వాణిజ్యం, పెట్టుబడి కోసం భారతదేశం పట్ల జాంబియా ఆసక్తి కనబరుస్తోంది. అయితే రవాణా, జాంబియా ఆర్థిక వ్యవస్థ పరిమాణం ప్రధాన అడ్డంకులుగా నిలుస్తూ పరిమితులు విధిస్తున్నాయి.

వారిష్ సన్ వ్యవసాయ-పరిశ్రమ,ఆహార భద్రత మంత్రి శ్రీ మనీష్ గోబిన్‌తో జరిగిన సమావేశంలో శ్రీ తోమర్ మాట్లాడుతూ భారతదేశం చారిత్రక, జనాభా మరియు సాంస్కృతిక కారణాల వల్ల మారిషస్‌తో సన్నిహిత, దీర్ఘకాల సంబంధాలను పంచుకుంటుందని చెప్పారు. ద్వీపంలోని 1.2 మిలియన్ల జనాభాలో 70% మంది భారతీయ సంతతికి చెందిన వారు ఉన్నారు. 1948లో మారిషస్‌కు స్వాతంత్ర్యం రాకముందే స్వతంత్ర భారతదేశం దౌత్య సంబంధాలను ఏర్పరచుకున్న కొన్ని ముఖ్యమైన దేశాలలో మారిషస్ ఒకటి. రెండు దేశాల నాయకత్వాల మధ్య విశ్వాసం , పరస్పర అవగాహన ఉంది. దీనివల్ల రెండు దేశాల మధ్య సంబంధాలు బలంగా కొనసాగుతున్నాయి.సముద్ర భద్రత, అభివృద్ధి భాగస్వామ్యం, సామర్థ్యం పెంపుదల అంతర్జాతీయ వేదికలలో రెండు దేశాలు కలిసి పనిచేస్తూ సంబంధాలను పటిష్టం చేసుకుంటున్నాయి. . భారతదేశం మరియు మారిషస్ మధ్య శాశ్వతమైన సాంస్కృతిక ప్రజల మధ్య సంబంధాలు ఉన్నాయి. మారిషస్‌లోని ఇండియన్ కల్చరల్ సెంటర్ (ప్రపంచంలో భారతదేశం అతిపెద్దది), హిందీని ప్రోత్సహించే ద్వైపాక్షిక సంస్థ అయిన ప్రపంచ హిందీ సెక్రటేరియట్ ద్వారా సంబంధాలు పటిష్టంగా ఉన్నాయి. . మారిషస్ అతిపెద్ద వాణిజ్య భాగస్వాములలో భారతదేశం ఒకటి. 2021-22 లో ద్వైపాక్షిక వాణిజ్యం 69% పెరిగి వి 786.72 మిలియన్లకు చేరుకుంది.

శ్రీ తోమర్, శ్రీలంక వ్యవసాయ మంత్రి శ్రీ మహింద అమరవీర మధ్య జరిగిన సమావేశంలో వ్యవసాయానికి సంబంధించిన అంశాలు చర్చకు వచ్చాయి. . భారతదేశం , శ్రీలంకలో ప్రజలు పెద్ద సంఖ్యలో వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు.వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఇరువైపులా ఒకే విధమైన ప్రాధాన్యతలు ఉన్నాయని శ్రీ తోమర్ చెప్పారు. వ్యవసాయ రంగంలో ఇరువక్షాల మధ్య సహకారం మరింత మెరుగు పడేందుకు అవకాశం ఉందన్నారు. శ్రీలంక వాణిజ్యం సాగిస్తున్న అతిపెద్ద వాణిజ్య భాగస్వాములలో భారతదేశం ఒకటిగా ఉంది సార్క్‌లో భారతదేశం అతిపెద్ద వాణిజ్య భాగస్వాములలో శ్రీలంక ఒకటి.

అంతర్జాతీయ సదస్సు సందర్భంగా వ్యవసాయ మంత్రి శ్రీ తోమర్ సమక్షంలో 2023-2027 మధ్య సహకారం కోసం ప్రపంచ ఆరోగ్య కార్యక్రమం, భారతదేశం ఒప్పందంపై సంతకం చేశాయి. కార్యక్రమంలో ఐక్యరాజ్య సమితి ప్రపంచ ఆరోగ్య కార్యక్రమం డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ శ్రీ మనోజ్ జునేజా, భారతదేశంలో సంస్థ ప్రతినిధి, కంట్రీ డైరెక్టర్ శ్రీమతి ఎలిజబెత్ ఫౌర్ పాల్గొన్నారు.ఆహారం, ప్రజా పంపిణీ శాఖ, వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ,పర్యావరణం, అటవీ వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ సంయుక్తంగా ఈ అవగాహన ఒప్పందాన్ని అమలు చేస్తాయి. ఆహార స్వయం సమృద్ధి ప్రోత్సహించడం, ఆకలి సవాలుకు దీర్ఘకాలిక పరిష్కారాలను అమలు చేయడానికి, ప్రభుత్వం, ప్రపంచ దేశాలు అమలు చేస్తున్న కార్యక్రమాలకు ప్రపంచ ప్రయత్నాలకు ప్రపంచ ఆరోగ్య కార్యక్రమం అందిస్తున్న సహకారాన్ని శ్రీ తోమర్ ప్రశంసించారు. ప్రపంచ చిరుధాన్యాల నిర్వహణకు సహకరిస్తున్న డబ్ల్యుఎఫ్‌పికి ధన్యవాదాలు తెలిపిన ఆయన డబ్ల్యుఎఫ్‌పి, భారత ప్రభుత్వం మధ్య కుదిరిన అవగాహన వల్ల లక్ష్యాలను సాధించడానికి అవకాశం కల్పిస్తుందని అన్నారు.

అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం - 2023 లో భాగంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ సందర్శించిన కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ శ్రీ అన్నతో తయారు చేసిన రుచికరమైన ఐస్‌క్రీమ్‌ను ఆస్వాదించారు. ఈ ఆవిష్కరణ కోసం స్టాల్ ఆవరేటర్. శ్రీ తోమర్ ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ క్యులినరీ అసోసియేషన్ లైవ్ కుకింగ్ కౌంటర్‌లో భారతీయ శ్రీ అన్నతో కలిపి ఆసియా సలాడ్‌ను మంత్రి స్వయంగా సిద్ధం చేసి రుచి చూశారు కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీ కైలాష్ చౌదరి , కార్యదర్శి శ్రీ. మనోజ్ అహుజా తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇతర స్టాల్స్‌ను కూడా ఉన్నతాధికారులు సందర్శించారు. ఎగ్జిబిషన్ చూసేందుకు పాఠశాల, కళాశాల విద్యార్థులు తరలివచ్చారు. గత రెండు రోజులుగా వేలాది మంది చిన్నారులు ఇక్కడికి వచ్చారు.

దేశానికి ఐకాన్‌గా టీటీడీ మానుస్క్రిప్ట్స్ ప్రాజెక్ట్ : టీటీడీ ఈవో

తిరుపతి, మార్చి 20:టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న మాను స్క్రిప్ట్స్ ప్రాజెక్టు దేశానికే ఐకాన్ గా తయారు కావాలని, ఇక్కడ స్కాన్ చేసి భద్రపరిచిన మానుస్క్రిప్ట్స్ పై పిహెచ్ డి లు చేసే స్థాయికి తీసుకుని రావాలని టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి అన్నారు. మానుస్క్రిప్ట్స్ ప్రాజెక్టు ప్రగతిపై సోమవారం శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టు ప్రగతిపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఈవో ధర్మారెడ్డి మాట్లాడుతూ? పురావస్తు శాఖ నుంచి తెచ్చిన సుమారు 5500 తాళపత్ర గ్రంథాల్లో ఇప్పటివరకు 3370 తాళపత్ర గ్రంథాలు స్కాన్ చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో 2,11,313 తాళపత్రాలు ఉన్నట్లు ఆయన చెప్పారు. రెండు నెలల్లో మిగిలిన గ్రంథాలను కూడా స్కాన్ చేయడానికి అవసరమైన సాంకేతిక సహకారం, సిబ్బందిని ఇస్తామని ఈవో వివరించారు.

ప్రస్తుతం రోజుకు ఎన్ని తాళపత్రాలు స్కాన్ చేస్తున్నారు, తాళపత్రం శుభ్రపరచడం నుంచి తైల శోధన, స్కానింగ్ వరకు జరిగే వివిధ ప్రక్రియల గురించి ఈవో తెలుసుకున్నారు. వేదాంతం, పురాణాలు, కావ్యాలు, జ్యోతిష్యం తదితర అంశాలకు సంబంధించిన తాళపత్ర గ్రంథాలు ఉన్నాయని అధికారులు వివరించారు. ఇవి జాతి సంపద అని, వీటిని జాగ్రత్తగా స్కాన్ చేసి ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా తెలుగులో తర్జుమా చేయాలని ఈవో అధికారులకు సూచించారు. ఇలా తర్జుమా చేసిన వాటిని పుస్తక రూపంలో తేవడానికి ఒక ప్రాజెక్టు తయారు చేసి ప్రతిపాదనలు ఇవ్వాలని ఆదేశించారు. ఈ పుస్తకాల ఆధారంగా పి హెచ్ డి చేయడానికి అవసరమైన వాతావరణం కల్పించి పిహెచ్ డి లు ప్రదానం చేసే ఏర్పాటు చేయాలన్నారు. సనాతన జీవన్ ట్రస్టు సహకారంతో టీటీడీ ఆధ్వర్యంలో వేద విశ్వవిద్యాలయం పర్యవేక్షణలో జరుగుతున్న ఈ ప్రాజెక్టుకు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు తేవాలని ఆయన ఆకాంక్షించారు.

ఏజి లైవ్ 2023: ది మిల్లెట్ ఛాలెంజ్", గ్లోబల్ శ్రీ అన్నా కాన్ఫరెన్స్‌లో భాగంగా చిరుధాన్యాల (మిల్లెట్స్)

న్యూఢిల్లీ, మార్చి 20:'ఏజి లైవ్ 2023: ది మిల్లెట్ ఛాలెంజ్,' చిరుధాన్యాల ఆధారిత ఆవిష్కర్తలు/వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులు మరియు ఇతర లబ్దిదారుల మధ్య పరస్పర అనుసంధానాన్ని పెంచడం ద్వారా ప్రభావం చూపే లక్ష్యంతో ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన గ్లోబల్ శ్రీ అన్నా సదస్సులో భాగంగా చిరుధాన్యాలకు ప్రత్యేకమైన వ్యాపార సమస్యలు మరియు సవాళ్లను పరిష్కరించడం కోసం సదస్సు జరిగింది. యువ పారిశ్రామికవేత్తలు మరియు ఆవిష్కర్తలు తమ చిరుధాన్యాల ఆధారిత వినూత్న ఉత్పత్తులు మరియు సాంకేతికతలను వ్యాపార నాయకులు, ఇంక్యుబేటర్లు మరియు పెట్టుబడిదారులతో కూడిన విశిష్ట జ్యూరీ ముందు నిధులను సమీకరించడానికి మరియు సంభావ్య వృద్ధి అవకాశాలకోసం ప్రదర్శించారు.

ఎస్ శివకుమార్, సి ఐ ఐ కోర్ గ్రూప్ ఆన్ ఏ జీ టెక్ మరియు గ్రూప్ హెడ్, అగ్రి డ ఐ టీ వ్యాపారాలు, ఐ టీ సీ లిమిటెడ్; డాక్టర్ నీరూ భూషన్, అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్, మేధో సంపత్తి డ సాంకేతిక నిర్వహణ ఐకర్ ; ప్రశాంత్ పరమేశ్వరన్, మేనేజింగ్ డైరెక్టర్, టాటా కన్స్యూమర్ సోల్‌ఫుల్ ప్రైవేట్ లిమిటెడ్; శుభదీప్ సన్యాల్, భాగస్వామి, ఓమ్నివోర్ భాగస్వాములు; మిస్టర్ ఇమ్మాన్యుయేల్ ముర్రే, ఇన్వెస్ట్‌మెంట్ డైరెక్టర్, కాస్పియన్ ఇంపాక్ట్ ఇన్వెస్ట్‌మెంట్; గౌరవ్ కుమార్, డైరెక్టర్, మండల రాజధాని; డాక్టర్ మిజనూర్ రెహమాన్, డైరెక్టర్, పెప్సికో; శ్రీమతి మహిమా జోషి, సీనియర్ పోర్ట్‌ఫోలియో అనలిస్ట్, సోషల్ ఆల్ఫా; మిస్టర్ రోహిత్ ధండా, క్యాపిటల్ మార్కెట్స్ డ స్ట్రాటజిక్ అలయన్స్, సమున్నతి ఫైనాన్షియల్ ఇంటర్మీడియేషన్ డ సర్వీసెస్ ప్రైవేట్. లిమిటెడ్ మరియు నెస్లే ఆర్ అండ్ డి సెంటర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు హెడ్ జగదీప్ మరాహర్ జ్యూరీలో ప్రముఖ సభ్యులు.

పద్మావతిని సత్కరించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా

ఖమ్మం,మార్చి 20: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మంకు చెందిన పద్మావతి ఇటీవలే మూడోసారి అవార్డు అందుకుంది. రెండేళ్ల వయసులోనే ఆమె పోలియోతో రెండు కాళ్లు చచ్చుపడిపోయాయి. ఎనిమిది ఆపరేషన్ల అనంతరం క్యాలిపర్స్, కర్రల సాయంతోనే నడిచేవారు. పట్టుదలతో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. దాసరి నారాయణరావు పాటల పోటీల్లో పాల్గొనడానికి 1995 లో హైదరాబాద్ వచ్చారు. హైదరాబాద్ వచ్చాక వంశీ ఆర్ట్ థియేటర్లో చేరి పౌరాణిక పద్య నాటకాలు నేర్చుకున్నారు. కృష్ణుడు, వేంకటేశ్వరుడు, పాండురంగడు పాత్రలు వేశారు. శ్రీకృష్ణతులాభారంలో సత్యభామ పాత్రతో మంచి గుర్తింపు వచ్చింది . దేశవ్యాప్తంగా ముఖ్యమైన నగరాల్లో ప్రదర్శనలు ఇచ్చారు. పూర్తిగా నిలబడలేకపోయినా.. రెండున్నర గంటలపాటు కర్రల సాయంతోనే కదులుతూ నవరసాలు పలికించేవారు. కళారంగంలో ఈమె ప్రతిభకు గుర్తింపు లభించింది. మొదటిసారి 2009లో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. 2011లో మహిళ కళాకారిణిగా రాణిస్తున్నందుకు గుర్తింపుగా రాష్ట్రపతి చేతుల మీదుగా స్త్రీ శక్తి పురస్కారం అందుకున్నారు. మూడోసారి రాష్ట్రపతి చేతుల మీదుగా 2022 డిసెంబరు 3న అవార్డును అందుకున్నారు. కళాకారిణిగా ఉంటూ వ్యక్తిగతంగా చేస్తున్న సామాజిక కార్యక్రమాలకు గుర్తింపుగా సర్వశ్రేష్ఠ దివ్యాంగన్ గా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.

ఈసందర్భంగా దివ్యంగురాలైన సర్వజ్యేష్ఠ పద్మావతిని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఐవీఎఫ్ తెలంగాణ అధ్యక్షుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ప్రముఖ వాస్తు నిపుణులు కేంద్ర ఫిల్మ్ సెన్సార్ బోర్డు మెంబర్ కృష్ణాదిశేషుతో కలిసి హయత్ నగర్ లో ఉంటున్న పద్మావతి నివాసానికి వెళ్లి కలిసి వారికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ స

ప్రతి ప్రాణి తన గురించి తాను తెలుసుకున్నప్పుడే ఉత్తములవుతారు

హైదరాబాద్ మార్చ్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: ఎన్.ఆర్ నగర్ గురుస్తాన్ పిరమిడ్ సెంటర్లో ఫిల్మ్ ఇండస్ట్రీ రామ్,లక్ష్మణ్ ఫైటర్స్ గార్ల తో ఎఫ్ ఎఫ్ కేఎం జి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ కోవూరి సత్యనారాయణగౌడ్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంలో మాట్లాడుతూ ఫైటర్స్ రామ్, లక్ష్మణ్ ద్వారా గ్రహించదగిన, తెలుసుకోదగిన విషయాలు అవి ఏమనగా ఈ సృష్టిలో ప్రతి ప్రాణి తన గురించి తాను తెలుసుకున్నప్పుడే ఉత్తముడవుతాడని, నలుగురికి ఉపయోగపడేలా ఆదర్శవంతంగా ఉండేలా ఉంటాడని తెలియజేస్తూ మన జీవితంలో ఇంకా మనం తెలుసుకోవాల్సింది ఎంతో ఉందనే? భావనలో ఉంటూ ప్రకృతికి దగ్గరగా బ్రతకాలని అప్పుడే ఆ ప్రకృతి మనకు ఏది కావాలో అది సమకూరుస్తుందని చాలా స్పష్టంగా తెలియజేశారని చెప్పారు. అదేవిధంగా ఈరోజు ఫిల్మ్ ఇండస్ట్రీ ఫైటర్స్ రామ్,లక్ష్మణ్ గార్లను కలవడానికి గల కారణం ఆ ప్రకృతియే అని కొనియాడుతూ మనం ఏ విధంగా ఆలోచిస్తామో అలాంటి వారినే మన జీవితంలో ప్రకృతి దగ్గరకు చేస్తుందని సంతోషిస్తూ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ యొక్క గురుస్తాన్ పిరమిడ్ ధ్యాన కేంద్ర సత్సంగ్ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పిరమిడ్ ధ్యానులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం....!

సంగారెడ్డి, మార్చి 20 (నేటి నిజం ప్రతినిధి) జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు కోసం ఔత్సాహిక చేనేత కళాకారుల నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు విజయలక్ష్మి సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

ఇట్టి అవార్డు చేనేత కళాకారులకు, చేనేత డిజైనర్లకు వారి వృత్తి నైపుణ్యత, ప్రత్యేకతల ఆధారంగా ఇవ్వడం జరుగుతుందన్నారు.

అవార్డు గ్రహీతలకు 25 వేల రూపాయల నగదు, మెమెంటో, సర్టిఫికెట్ తో సన్మానిస్తారని తెలిపారు.

చేనేత కళాకారులు

31 డిసెంబర్,2022 నాటికి 30 సంవత్సరాల వయసు కలిగి, చేనేత రంగంలో 10 సంవత్సరాల అనుభవం గల వారు అర్హులని, అదేవిధంగా చేనేత డిజైనర్లకు 31 డిసెంబర్ 2022 నాటికి 25 సంవత్సరాల వయస్సు కలిగి , చేనేత డిజైన్స్ రంగంలో ఐదు సంవత్సరాల అనుభవం గల వారు అర్హులని పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి గల ఒత్సాహికులు నిర్ణీత దరఖాస్తు ఫారంలో పూర్తి వివరాలను నింపి, నైపుణ్యతను చాటే నమూనాలను (శాంపిల్స్) సంగారెడ్డి కలెక్టరేట్లోని చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు కార్యాలయంలో ఏప్రిల్, 15లోగా సమర్పించాలని ఆమె సూచించారు.

దరఖాస్తు ఫారం , ఇతర వివరాల కోసం అదే కార్యాలయంలో సంప్రదించవచ్చని సూచించారు.

ఇట్టి అవకాశాన్ని జిల్లాలోని చేనేత కళాకారులు, చేనేత డిజైనర్లు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

కేటీఆర్‌ను క్యాబినెట్ నుండి భర్తరఫ్ చేయాలి...!

- బీజేపి రాష్ట్ర నాయకులు రాజేశ్వర్ రావు దేష్ పాండే.

సంగారెడ్డి మార్చి 20 (నేటి నిజం ప్రతినిధి) టి ఎస్ పి ఎస్ సి పేపర్ లీకేజీ పై బిజెపి పార్టీ నాయకులు నిరసన దీక్షను చేపట్టారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి లోని నటరాజ్ థియేటర్ ముందు సోమవారం నాడు బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావుదేశ్ పాండే ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆ పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమంలో భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావుదేశ్పాండే మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం మనమంతా కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కెసిఆర్ కుటుంబానికి మాత్రమే దక్కిందన్నారు. ఇంకా మనందరికీ రజాకర్ల పాలనే కొనసాగుతుందన్నారు. నిరుద్యోగులకు ఇప్పటివరకు తెలంగాణ ప్రభుత్వంలో కేసీఆర్ పాలనలో ఒక ఉద్యోగం కూడా రాలేదని విమర్శించారు. ఆరు నెలలు ఓపిక పడితే వచ్చేది రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వమే అన్నారు. టి యస్ పి యస్ సి పేపర్లు కేటీఆర్ వారి అనుచరులతో లీక్ చేయించారని మండిపడ్డారు. మంత్రి కేటీఆర్ ను క్యాబినెట్ నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులైన యువకులు భయపడవద్దని , వచ్చే బిజెపి ప్రభుత్వంలోనే తప్పక న్యాయం జరుగుతుందని ఊరటనిచ్చారు. ఈ కార్యక్రమంలో సంగమేశ్వర్, విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ రాజు, రవికుమార్ గౌడ్, ఉదయ్ బాబు, రజినీకాంత్, రాములు, రాజశేఖర్ రెడ్డి, పవన్, యశ్వంత్ , సంగారెడ్డి మండల అధ్యక్షుడు పాపయ్య ,రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మార్కెట్‌గా తీర్చిదిద్దుతాం-మంత్రి పువ్వాడ

ఖమ్మం,మార్చి 20: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం మార్కెట్ ను అంతర్జాతీయ మార్కెట్ కు చిరునామాగా తీర్చిదిద్దుతామని, చిల్లీస్ కు హబ్ గా చేస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో తేజ రకం కొత్త మిర్చికి రికార్డు స్థాయిలో ధర పలికింది. ఖమ్మం మార్కెట్ చరిత్రలో అత్యధికంగా క్వింటాల్ మిర్చికి రూ. 25,550 పలకడం ఇదే ప్రథమం. సోమవారం ఖమ్మం వ్యవసాయ మిర్చి మార్కెట్ నందు నిర్వహించిన జెండా పాటలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని జెండా పట్టి ధర నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? తెలంగాణ ప్రభుత్వంలో ఖమ్మం మిర్చి మార్కెట్ లో రికార్డు స్థాయిలో ధర పలికిందన్నారు. కొన్ని క్వింటాలే కాదు? రైతులు పండించిన ప్రతి బస్తాలను కొనుగోలు చేస్తారన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు.

తెలంగాణ ప్రభుత్వం వచ్చాక వ్యవసాయం లాభసాటిగా మారిందని, మనం పండించే మిర్చికి అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఉందన్నారు. ఖమ్మంలో చైనా దేశం మిర్చి కంపెనీలు ఏర్పాటు చేసి చైనాకి క్వాలిటీ మిర్చి ఎగుమతి చేస్తున్నామన్నారు. మిర్చి ఘాట్ కంటే రైతుల మీద ప్రేమ ఎక్కువ అని, అందుకే రైతుల ప్రయోజనాలు ముఖ్యమన్నారు. మార్కెట్ కమిటీ చైర్పర్సన్ దోరేపల్లి శ్వేత, వైస్ చైర్మన్ షేక్ అఫ్జల్, ఉన్నత శ్రేణి కార్యదర్శి రుద్రాక్ష మల్లేశం, ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు, దిగుమతి శాఖ అధ్యక్షులు దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, పత్తిపాక రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

మైదానాలు ఆరోగ్య ఆలయాలు

- హెల్దీ ఎకానమికి.. క్రీడలె కీలకం

-శాట్స్ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్

హైదరాబాద్, మార్చి 20:గచ్చిబౌలి లో హైదరాబాద్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 100మీటర్స్ రన్ "స్ప్రింట్" ఛాంపియన్ షిప్ ముగింపు కార్యక్రమం కు ముఖ్య అతిధిగా శాట్స్ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ హాజరైనారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆంజనేయ గౌడ్ మాట్లాడుతూ క్రీడాకారులు ఏ రంగంలో ఉన్న మిగితా వారికంటే అత్యధిక ఫలితాలు ఆయా ,సంస్థలకు అందిస్తారు అని అన్నారు.క్రీడల ద్వారా మాత్రమే ఆరోగ్యం, ఉత్సాహవంతులైన ప్రతిభావంతులు సమాజానికి లభిస్తారని అన్నారు. అన్ని రంగాలను అభివృద్ధి పథంలో నడిపించిన సీఎం కెసిఆర్ క్రీడా రంగానికి కూడ అండగా నిలిచారాని వివరించారు. నిఖత్ జరిన్, ఈషా సింగ్ తదితర క్రీడాకారులకు రెండు కోట్ల రూపాయల నగదు, కోట్లాది రూపాయల విలువైన ఇళ్ల స్థలాలను సీఎం కెసిఆర్ అందజెసారని అన్నారు. తెలంగాణ రాష్ట్రము లో క్రీడలు వర్ధిల్లిలానే దృక్పధంతో కెసిఆర్ ప్రభుత్వం చేయాత అందిస్తుందని అన్నారు. ప్రయివేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు సైతం, క్రీడాకారులను, క్రీడా అసోసియేషన్ లకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమం లో స్లెట్ విద్యా సంస్థల అధినేత వాసిరెడ్డి అమరనాథ్ , అర్జున,ద్రోణాచార్య అవార్డు గ్రహీతలు రమేష్, శోభ, అథ్లెటిక్ అసోసియేషన్ కి చెందిన ప్రొఫెసర్ రాజేష్, సారంగ పాణి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.ఈ పోటీల్లో రెండు వేలమంది కి పైగా క్రీడకారులు పాల్గొన్నారు

భద్రాద్రి సీతారామచంద్ర స్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించాలి-మంత్రి పువ్వాడ

ఖమ్మం,మార్చి 20: (నేటినిజం ప్రతినిధి): ఈనెల 30వ తేదిన శ్రీరామ నవమిని పురస్కరించుకుని భద్రాద్రి శ్రీసీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం ఈసారి అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. రెండో అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో స్వామివారి కల్యాణ మహోత్సవం వేలాదిగా భక్తజన సందోహనం నడుమ వైభవోపేతంగా ఈనెల 30న జరిగే స్వామివారి కల్యాణ ఉత్సవంకై భక్తులకు ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాల ఏర్పాట్లపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయలో జిల్లా కలెక్టర్ అనుదీప్ అధ్వర్యంలో ఆలయ అధికారులు, పోలీస్, పంచాయతిరాజ్, విద్యుత్, రవాణా, గ్రామ పంచాయతి, ఆర్టీసి, వైద్య ఆరోగ్య, ఇరిగేషన్, ఫైర్, రెవెన్యూ, ఎండోమెంట్ సంభందిత శాఖల అధికారులు, ఆలయ అర్చకులతో సమీక్ష నిర్వహించారు.

ఈనెల 30న జరగనున్న రాములవారి కల్యాణం, 31న పుష్కర పట్టాభిషేకం నేపథ్యంలో ఇప్పటి వరకు చేపట్టిన చర్యలపై జిల్లా కలెక్టర్ అనుదీప్ ను ఆయా వివరాలు అడిగి తెలుసుకున్నారు.

కళ్యాణ మహోత్సవంకు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖులు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ వివరించారు. ఇప్పటి వరకు 200 క్వింటాల తలంబ్రాలు, ప్రతి ఒక్కరూ కళ్యాణం తిలకించేందుకు 6 భారీ ఎల్‌సిడి లు, తెప్పోత్సవం వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు, 200 మంది స్విమ్మర్లు, 135 వివిధ రకాల బోట్స్, ఎక్కడికక్కడ తగు సిబ్బంది, సిబ్బంది వారి విధులకు అనుగుణంగా జాకెట్స్, 75 శాతం వసతి సౌకర్యాలు, పబ్లిక్ టాయిలెట్స్, విద్యుత్ దీపాలు, 4 ఫైర్ ఇంజన్లు, సిగ్నల్ ఇబ్బంది లేకుండా క్షుణ్ణమైన సమాచారం కోసం 30 ప్రత్యేక హ్యాండ్ సెట్స్ (WALKIES) తదితర ఏర్పాటు చేశామన్నారు. భక్తులకు సౌకర్యంగా ఉండేందుకు డిఆర్‌డిఓ అధ్వర్యంలో 25 సమాచార కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, అందులో వేదిక పూర్తి మాప్, కళ్యాణం వివరాలు, సమయంతో కూడిన 25 వేలు కరపత్రాలు ముద్రిస్తున్నామని, ప్రతి కేంద్రంలో వెయ్యి కరపత్రాలు ఉంచుతామని పేర్కొన్నారు. సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చే అశేష భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సారి లక్ష మందికి పైగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున స్వామివారి ప్రసాద లడ్డూలను అధిక సంఖ్యలో పెంచి, విరివిగా కౌంటర్ లను ఏర్పాటు చేసి భక్తులకు అందుబాటులో ఉంచాలన్నారు. సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా తాత్కాలిక వసతి, మరుగుదొడ్లు, ఉచిత వైద్యశిభిరాలను ఏర్పాట్లు చేయాలని సూచించారు. పార్కింగ్ ప్రాంగణాలు దూర ప్రాంతాలలో కాకుండా సాధ్యమైనంత దెగ్గరగా ఉండేలా చూడాలని సూచించారు. భక్తుల కోరిక మేరకు తలంబ్రాలు విరివిగా అందుబాటులో ఉండేలా ఎక్కువ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని, కళ్యాణంకు వచ్చే భక్తులు వేసవి తాపానికి గురై అనారోగ్యం పాలు కాకుండా బ్లీచింగ్ ను ఎప్పటికప్పుడు వెదజల్లుతూ పరిశుభ్రత పాటిస్తూ, ORS,, మజ్జిగ, వాటర్ ప్యాకెట్స్ ను అందుబాటులో ఉంచి ఉచితంగా అందించాలన్నారు.

ప్రత్యక్షంగా స్వామి వారి కళ్యాణంను తిలకించేందుకు రాలేని వారికోసం వారధిగా ఉన్న మీడియాకు ప్రత్యేక విభాగంను ఏర్పాటు చేసి ప్రసార సదుపాయాలు కల్పించాలన్నారు.

భక్తులు సులువుగా కళ్యాణ ప్రాంగణంకు చేరుకునేలా ఎక్కడికక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. తలంబ్రాల వద్ద తొక్కిసలాట లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, కళ్యాణంలో విధులు నిర్వర్తిస్తున్న ప్రతి ఉద్యోగికి వారి విధులు ముగించుకున్నాక ప్రత్యేకంగా తలంబ్రాలు అందజేయాలని ఆలయ ఈఓ ను మంత్రి పువ్వాడ అదేశించారు. అగ్నిమాపక సిబ్బంది, రెస్క్యూ టీమ్స్ అప్రమత్తంగా ఉండాలని, మంటలను ఆర్పే పరికరాలు, Fire Extinguisher లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆలయంలో కల్యాణ మంటపాలకు రంగులు అద్ది మెరుగులు దిద్దాలన్నారు. నిర్దేశించిన పనులన్నీ 28వ తేదీ కల్లా శ్రీరామ నవమి పనులు పూర్తచేయాలని, మిథిలా స్టేడియం స్వామివారి కళ్యాణ మండపం వద్ద భక్తులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాల ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తుల తాకిడి అధికంగా ఉండనున్న నేపథ్యంలో అవసరమైతే CRPF బలగాలను వినియోగించుకోవాలని, వరంగల్, ఖమ్మం జిల్లా పోలీసులను కూడా వినియోగించుకుని పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. సమీక్షలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు , ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే పొదెం వీరయ్య, జెడ్ పి చైర్మన్ కొరం కనకయ్య, జిల్లా ఎస్పీ వినీత్, అదనపు వెంకటేశ్వర్లు, ఆలయ ఈఓ రమాదేవి , వివిధ శాఖల జిల్లా అధికారులున్నారు.

ప్రపంచ చిరుధాన్య (శ్రీ అన్న) సదస్సుకు ప్రధానమంత్రి శ్రీకారం

న్యూఢిల్లీ, మార్చి 20: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ ప్రపంచ చిరుధాన్య (శ్రీ అన్న) సదస్సును ప్రారంభించారు. న్యూఢిల్లీలోని పూసా రోడ్డులో 'ఎన్ఎఎస్‌సి' సముదాయంలోగల 'ఐఎఆర్ఐ' ప్రాంగణంలోని సుబ్రమణ్యం హాలులో ఉదయం 11:00 గంటలకు మొదలైన ఈ సదస్సు రెండు రోజులపాటు కొనసాగుతుంది. ఈ సందర్భంగా చిరుధాన్యాల సంబంధిత అంశాలన్నిటిపైనా చర్చా కార్యక్రమాలు నిర్వహిస్తారు. చిరుధాన్యాలపై రైతులు, వినియోగదారులు, ఇతర బ,ాగ్స్వామ్యులకు ప్రోత్సాహం-అవగాహన; చిరుధాన్య విలువ శ్రేణి విస్తరణ; చిరుధాన్యాలతో ఆరోగ్య-పోషక ప్రయోజనాలు; మార్కెట్ సంధానం; పరిశోధన-అభివృద్ధి వంటివన్నీ ఇందులో భాగంగా ఉంటాయి. ప్రపంచ సదస్సుతోపాటు చిరుధాన్య ప్రదర్శన, విక్రయ-కొనుగోలుదారుల సమావేశ సంబంధిత కేంద్రాన్ని కూడా ప్రధానమంత్రి ప్రారంభించి, సందర్శించారు. అంతేగాక స్మారక తపాలా బిళ్ల, నాణేన్ని కూడా ఆయన ఆవిష్కరించారు. అనంతరం డిజిటల్ రూపంలో భారత చిరుధాన్యాలు (శ్రీ అన్న).. అంకుర సంస్థల సంగ్రహాన్ని, చిరుధాన్య ప్రమాణాల పుస్తకాన్ని ప్రధాని ఆవిష్కరించారు.

ఈ సదస్సు ప్రారంభం నేపథ్యంలో అంతర్జాతీయ నేతలు తమ సందేశాలు పంపారు. ఈ కార్యక్రమ నిర్వహణపై ఇథియోపియా అధ్యక్షురాలు గౌరవనీయ సాహ్లే-వార్క్ జెవ్డే భారత ప్రభుత్వాన్ని అభినందించారు. నేటి కాలంలో ప్రజలకు ఆహార సరఫరా, పోషకాల లభ్యతకు చిరుధాన్యాలు భరోసా ఇస్తాయని ఆమె అన్నారు. ఉప-సహారా ఆఫ్రికాలో ఇథియోపియా ఒక ముఖ్యమైన చిరుధాన్య ఉత్పాదక దేశం. ఈ నేపథ్యంలో చిరుధాన్యాలపై ప్రచార విస్తృతి కోసం విధానపరంగా శ్రద్ధ చూపాల్సిన ఆవశ్యకతను సదస్సు గుర్తుచేస్తుందని ఆమె పేర్కొన్నారు. అలాగే వాటి పర్యావరణ వ్యవస్థకు అనుగుణంగా వంటల సాగు సానుకూలతపై అధ్యయనం దిశగా ఈ కార్యక్రమం ప్రయోజనాన్ని ఆమె నొక్కిచెప్పారు.

చిరుధాన్యాలకు ప్రాచుర్యం కల్పించడంలో భారత్ ప్రపంచ నాయకత్వ బాధ్యత చేపట్టిందని గయానా అధ్యక్షుడు డాక్టర్ మహమ్మద్ ఇర్ఫాన్ అలీ తన సందేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రపంచంలోని ఇతర దేశాల ప్రయోజనార్థం తన నైపుణ్యాన్ని అందుబాటులో ఉంచుతోందని కొనియాడారు. సుస్థిర ప్రగతి లక్ష్యాల (ఎస్‌డిజి) సాధనలో అంతర్జాతీయ చిరుధాన్య సంవత్సరం విజయం ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. ఆహార భద్రతకు భరోసా కల్పించడంలో చిరుధాన్యాల కీలక ప్రాధాన్యాన్ని గయానా గుర్తించిందని ఆయన తెలిపారు. తమ దేశంలో చిరుధాన్యాల ఉత్పత్తి పెంపు లక్ష్యంగా 200 ఎకరాల భూమిని ప్రత్యేకంగా కేటాయించడం ద్వారా భారత్‌తో సహకారానికి గయానా శ్రీకారం చుట్టింది. తదనుగుణంగా గయనా ప్రభుత్వానికి భారతదేశం తన సాంకేతిక మార్గదర్శకత్వంసహా మద్దతు అందిస్తుంది.

సదస్సును ప్రారంభించిన అనంతరం ప్రధానమంత్రి ప్రసంగిస్తూ- ఈ కార్యక్రమ నిర్వహణలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరినీ అభినందించారు. ప్రపంచ శ్రేయస్సుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరం మాత్రమేగాక ఆ దిశగా భారతదేశానికిగల కర్తవ్య నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఒక సంకల్పాన్ని వాంఛనీయ ఫలితంగా మార్చడంలోని ప్రాముఖ్యాన్ని ఎత్తిచూపుతూ- భారత్ నిరంతర కృషివల్లనే ఐక్యరాజ్యసమితి 2023ను అంతర్జాతీయ చిరుధాన్య సంవత్సరంగా ప్రకటించిందని ప్రధానమంత్రి గుర్తుచేశారు. ఈ మేరకు ప్రపంచం అంతర్జాతీయ చిరుధాన్య సంవత్సర సంబరం నిర్వహించుకుంటున్న తరుణంలో భారత్ చేపట్టిన కార్యక్రమం ఈ దిశగా ఒక ముఖ్యమైన ముందడుగని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా చిరుధాన్యాల సాగు, ఆర్థిక వ్యవస్థ, ఆరోగ్య ప్రయోజనాలు, రైతులకు ఆదాయం వంటి అంశాలపై పంచాయితీలు, వ్యవసాయ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలే కాకుండా వివిధ దేశాల, రాయబార కార్యాలయాల చురుకైన భాగస్వామ్యంతో మేధోమథన గోష్ఠులు నిర్వహిస్తారని ప్రధానమంత్రి వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఇవాళ దాదాపు 75 లక్షల మంది రైతులు ఈ కార్యక్రమంతో వర్చువల్‌గా మమేకం అయ్యారని కూడా ఆయన తెలిపారు. కార్యక్రమం ప్రారంభించిన సందర్భంగా ఆయన చిరుధాన్య ప్రమాణాలపై పుస్తకావిష్కరణతోపాటు 'ఐసిఎఆర్' పరిధిలోని భారత చిరుధాన్య పరిశోధన సంస్థను ప్రపంచ నైపుణ్య కేంద్రంగా ప్రకటించారు. అలాగే ప్రపంచ చిరుధాన్య సదస్సు స్మారక తపాలా బిళ్ల, నాణేన్ని కూడా ప్రధాని ఆవిష్కరించారు.

ఈ సదస్సు వేదిక వద్ద ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించాల్సిందిగా ప్రతినిధులందరికీ ప్రధాని సూచించారు. అక్కడ చిరుధాన్యాల సాగు సంబంధిత అన్ని కోణాలనూ ఒకే కప్పుకింద అవగాహన చేసుకోవచ్చునని ఆయన పేర్కొన్నారు. చిరుధాన్య సంబంధిత వ్యాపారాలు, సాగువైపు అంకుర సంస్థలను మళ్లించడంలో యువత చూపుతున్న చొరవను ఆయన అభినందించారు. "చిరుధాన్యాలపట్ల భారత కర్తవ్య నిబద్ధతకు ఇదొక నిదర్శనం" అని ఆయన అన్నారు.

చిరుధాన్యాలకు భారత ముద్రలో భాగంగా 'శ్రీ అన్న'గా నామకరణం చేసినట్లు ప్రధానమంత్రి విదేశీ ప్రతినిధులకు వెల్లడించారు. 'శ్రీ అన్న' ఇప్పుడు కేవలం ఆహారం లేదా వ్యవసాయానికి పరిమితం కాదని ఆయన అన్నారు. చిరుధాన్యాలకు 'శ్రీ' అనే ఉపసర్గను చేర్చడానికిగల ప్రాధాన్యాన్ని భారత సంప్రదాయంపై అవగాహన గలవారు అర్థం చేసుకోగలరని పేర్కొన్నారు. "భారతదేశ సమగ్రాభివృద్ధికి శ్రీ అన్న ఒక మాధ్యమంగా మారుతోంది. గ్రామం-గ్రామీణ పేదలతో ఇది ముడిపడి ఉంది" అని ప్రధాని వ్యాఖ్యానించారు. అలాగే "శ్రీ అన్న- దేశంలోని చిన్నకారు రైతుల సౌభాగ్య ప్రదాయని; శ్రీ అన్న- కోట్లాది దేశపౌరుల పౌష్టికతకు పునాది; శ్రీ అన్న- ఆదివాసీ సమాజానికి సత్కారం; శ్రీ అన్న- తక్కువ నీటితో ఎక్కువ పంట; శ్రీ అన్న- రసాయన రహిత వ్యవసాయానికి మూలస్తంభం; శ్రీ అన్న- వాతావరణ మార్పుపై పోరాటంలో తిరుగులేని ఆయుధం" అని ప్రధానమంత్రి చిరుధాన్యాల ప్రాశస్త్యాన్ని ఘనంగా చాటారు.

శ్రీ అన్న'ను ప్రపంచ ఉద్యమంగా మార్చడంలో ప్రభుత్వ నిరంతర కృషి గురించి నొక్కిచెబుతూ- 2018లో చిరుధాన్యాలను పోషక-తృణధాన్యాలుగా ప్రకటించినట్లు గుర్తుచేశారు. అలాగే రైతులకు వాటి ప్రయోజనాలపై అవగాహన కల్పనతోపాటు వాటి మార్కెటింగ్‌పై ఆసక్తి కలిగించ డందాకా అన్ని స్థాయులలోనూ ఈ కృషి కొనసాగిందని తెలిపారు. దేశంలోని 12-13 రాష్ట్రాల్లో చిరుధాన్యాలు ప్రధానంగా పండిస్తుండగా ప్రతి ఇంట్లో నెలకు తలసరి వినియోగం 3 కిలోలకు మించేది కాదని, నేడు ఇది 14 కిలోలకు పెరిగిందని ప్రధాని పేర్కొన్నారు. అదేవిధంగా చిరుధాన్య ఆహార ఉత్పత్తుల అమ్మకాల్లోనూ దాదాపు 30 శాతం వృద్ధి నమోదైందని ఆయన తెలిపారు. చిరుధాన్యాలపై వంటకాలకు ప్రత్యేకించిన సామాజిక మాధ్యమ మార్గాలతోపాటు 'మిల్లెట్ కేఫ్'ల ప్రారంభాన్ని కూడా ఆయన గుర్తుచేశారు. "ఒక జిల్లా - ఒక ఉత్పత్తి' పథకం కింద దేశంలోని 19 జిల్లాల్లో సాగుకు అనువైన చిరుధాన్య రకాలను ఎంపిక చేశాం" అని శ్రీ మోదీ తెలిపారు.

భారతదేశంలో 2.5 కోట్లమంది చిన్నకారు రైతులు చిరుధాన్యాల ఉత్పత్తిలో ప్రత్యక్షంగా నిమగ్నమై ఉన్నారని ప్రధానమంత్రి తెలియజేశారు. వారి భూకమతాలు చాలా చిన్నవే అయినప్పటికీ అంతకుముందు వాతావరణ మార్పు నవాళ్లను ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో "భారత చిరుధాన్య ఉద్యమం- శ్రీ అన్నపై ప్రచారంతో దేశంలోని ఈ 2.5 కోట్ల మంది రైతులకు వాటి సాగు ఒక వరమని రుజువవుతుంది'' అని ప్రధాని అన్నారు. స్వాతంత్ర్యానంతరం చిరుధాన్యాలు పండించే 2.5 కోట్ల మంది చిన్నకారు రైతులను ప్రభుత్వం ఆదుకోవడం ఇదే తొలిసారి అని ఆయన వివరించారు. మరోవైపు చిరుధాన్యాలు ప్రాసెస్, ప్యాకేజ్ ఆహారాల రూపంలో ఇప్పుడు దుకాణాలు, మార్కెట్లకు చేరుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. 'శ్రీ అన్న' మార్కెట్‌కు ఊతం లభిస్తే ఈ 2.5 కోట్ల మంది చిన్నకారు రైతుల ఆదాయం కూడా పెరిగి, తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరుతుందని నొక్కిచెప్పారు. అదేవిధంగా 'శ్రీ అన్న'పై కృషిచేస్తున్న 500కుపైగా అంకుర సంస్థలు వచ్చాయని, వీటితోపాటు కొన్నేళ్లుగా 'ఎఫ్‌పిఒ'లు కూడా పెద్ద సంఖ్యలో ముందుకు వస్తున్నాయని ప్రధానమంత్రి వివరించారు. చిన్న గ్రామాల్లోని స్వయం సహాయ సంఘాల మహిళల ద్వారా మాల్స్, సూపర్ మార్కెట్లలో ప్రవేశించగల చిరుధాన్య ఉత్పత్తులతో దేశంలో పూర్తిస్థాయి సరఫరా గొలుసు అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.

జి-20కి భారత అధ్యక్ష బాధ్యతలకు "ఒకే భూమి-ఒకే కుటుంబం-ఒకే భవిష్యత్తు" ప్రధాన నినాదంగా ఉండటాన్ని ప్రధానమంత్రి ప్రముఖంగా ప్రస్తావిస్తూ- యావత్ ప్రపంచాన్నీ ఒకే కుటుంబంగా పరిగణించడమన్నది అంతర్జాతీయ చిరుధాన్య సంవత్సరంలోనూ ప్రతిఫలిస్తుందని పేర్కొన్నారు. "ప్రపంచం పట్ల బాధ్యత, మానవాళికి సేవపై సంకల్పానికి భారత్ సదా ప్రాధాన్యమిస్తుంది" అని ప్రధానమంత్రి అన్నారు. ఈ మేరకు యోగాను ఉదాహరిస్తూ- అంతర్జాతీయ యోగా దినోత్సవం ద్వారా యోగాభ్యాస ప్రయోజనాలు ప్రపంచం మొత్తానికీ అందేవిధంగా భారతదేశం కృషి చేసిందని గుర్తుచేశారు. నేడు ప్రపంచంలోని 100కుపైగా దేశాల్లో యోగా ఉద్యమం కొనసాగుతుండగా, 30కిపైగా దేశాలు ఆయుర్వేదానికీ గుర్తింపు ఇచ్చాయని పేర్కొంటూ ఆయన హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగ

మృతుల కుటుంబాలకు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ

రాజన్న సిరిసిల్ల, మార్చి 20: (నేటినిజం ప్రతినిధి): వేడిపల్లి మండలం వల్లంవల్లిలో గుండెపోటుతోమృతి చెందిన నాయిని శేఖర్ గౌడ్, భీమారం మండలం దేశాయిపేట గ్రామంలో మృతిచెందిన బ్రహ్మయ్య భౌతిక కాయాలకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి సోమవారం నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ వెలమ సమతా-నవీన్, మేడిపల్లి ఎంపీటీసీ అంకం సాగర్, కల్వకోట ఎంపీటీసీ రాజయ్య, దేశాయిపేట సర్పంచ్ స్వప్న-రాజేందర్, వల్లంపల్లి గ్రామశాఖ అధ్యక్షులు రాజగౌడ్, మేడిపల్లి మధు, రాజేశం రాజిరెడ్డి, లక్ష్మణ్, నాయకులు తదితరులు ఉన్నారు.

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కరించాలి

మెదక్, మార్చి 20: (నేటినిజం ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే స్పందించి పరిష్కరించవలసినదిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులకు సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన ఫిర్యాదీదారుల నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డిఆర్ డిఓ శ్రీనివాస్ లతో కలిసి 81 వినతులు స్వీకరించారు. ఇందులో ప్రధానంగా ధరణి, భూ సమస్యలు, భూమి సర్వే, పోడు భూములయూ సంబంధించి 46 వినతులు వచ్చాయి. కాగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఆసరా పింఛన్లు, రేషన్ కార్డు, జిల్లా విద్యా శాఖ, పంచాయతీ రాజ్ , ఎస్సి సంక్షేమం, తదితర శాఖలకు సంబంధించి వివిధ ఫిర్యాదులందాయి. ధరణి, భూ సమస్యలకు సంబంధించిన వినతులను రెవెన్యూ అధికారులకు అందజేస్తూ ఫిర్యాది దారుడు ఇచ్చిన వినతులపై మళ్ళి తిరిగి రాకుండా వారికి సరైన పరిష్కార మార్గం చూపాలని లేదా మార్గనిర్దేశం చేయాలన్నారు. అవసరమైన వాటికి సంబంధించి సంబంధిత మండల తహశీల్దార్ ల నుండి నివేదికలు తెప్పించుకొని పరిష్కారం చేయాలని, రెవిన్యూ పరిధిలోలేని ఆస్తి తగాదాలు, తదితర వాటికి న్యాయస్థానాన్ని ఆశ్రయి ంచవలసినదిగా ఫిర్యాదీదారులకు సూచించాలన్నారు. మిగతా వినతులను ఆయా అధికారులకు అందజేస్తూ త్వరితగతిన పరిష్కరిస్తూ ప్రజావాణి వెబ్ సైట్ లో వివరాలు పొందుపరచాలని సూచించారు. అనంతరం అధికారులనుద్దేశించి మాట్లాడుతూ మండలప్రత్యేకాధికారులు తమ మండలంలో కంటి వెలుగు శిబిరాలను సందర్శిస్తూ సరాసరి రోజు 150 మందికి తగ్గకుండా కంటి పరీక్షలు నిర్వహించేలా చూడాలని, లోటుపాట్లు ఉంటె వెంటనే జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తెలపాలని సూచించారు. అదేవిధంగా పదవ తరగత పరీక్షలో 100 శాతం విద్యార్థులు ఉతీర్ణత సాధించే దిశగా కృషి చేయాలన్నారు. ప్రత్యేక తరగతులను పర్యవేక్షిస్తూ, విద్యార్థులు రాని యెడల వారి తలిదండ్రులతో మాట్లాడి వచ్చేలా చూడాలని, విద్యార్థులకు స్నాక్స్ అందేలా చూడాలన్నారు. ఇక్కడ గుర్తించిన లోటుపాట్లను జిల్లా విద్యాశాఖాధికారి తెలపాలని, వారు జూమ్ సమావేశం ద్వారా అందరిని సమన్వయ పరచి మరింత మెరుగుకు సూచనలిస్తారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు సాయిబాబ, శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, జెంలా నాయక్, రజాక్, వేణు గోపాల్ రావు, రవి ప్రసాద్, జానకి రామ్ సాగర్, విజయలక్ష్మి, కరుణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా డీలర్లు నియామకం

సంగారెడ్డి మార్చి 20 (నేటి నిజం ప్రతినిధి) సంగారెడ్డి జిల్లాలోని కోహిర్ మండలంలోని సజ్జాపూర్ , కోహిర్ గ్రామాలకి చెందిన చౌక ధర దుకాణాల డీలర్లను జహీరాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి నియమించారని సజ్జాపూర్, కొహీర్ గ్రామాలకు చెందిన ఆనందము, రవి, రాజు, అరుణ్ కుమార్ లు ఆరోపించారు. సోమవారం నాడు సంగారెడ్డి కలెక్టరేట లో సోమవారము నిర్వహించే గ్రీవెన్స్ కి వచ్చి , వారు కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. కలెక్టరేట్లో విలేకరులతో మాట్లాడుతూ ఏ నిబంధనల మేరకు డీలర్ షిప్ నియమియామకానికి ప్రభుత్వ స్కీములు పొంది అనుభవిస్తున్న లబ్ధిదారులను నియామకం చేశారని వారు ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ జహీరాబాద్ ఆర్డీవో మాత్రం అవేవీ లెక్కచేయకుండా సజ్జాపూర్ లో ప్రభుత్వ స్కీమ్ ల ద్వారా లబ్ధి పొందిన వ్యక్తిని డీలర్ గా నియమించారు. కొహీర్ లో ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వ్యక్తిని డీలర్ గా నియమించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకుని పునర్ పరిశీలించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నియమించిన డీలర్లను తొలగించి అర్హులైన వారిని డీలర్లుగా నియమించాలని వారు కోరారు.

బీసీల కుల గణన చట్టసభల్లో రిజర్వేషన్లపై ఏప్రిల్ 3న చలో ఢిల్లీ

-జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇన్చార్జి కర్రి వేణుమాధవ్

హైదరాబాద్ మార్చ్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ జాతీయ బీసీ సంక్షేమ సంఘం సౌత్ ఇండియా అధ్యక్షుడు జబ్బల శ్రీనివాస్ గార్ల ఆధ్వర్యంలో ఏప్రిల్ మూడో తారీఖున ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద చట్టసభల్లో బీసీల రిజర్వేషన్ కోసం జాతీయ స్థాయిలో బీసీల కులగణన కోసం బీసీ ఉద్యోగుల ప్రమోషన్ లో రిజర్వేషన్ కోసం కేంద్రంలో ప్రత్యేక బిసి మంత్రిత్వ శాఖ కోసం ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద పెద్ద ఎత్తున జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పెద్ద ఎత్తున బిసి సంఘాల ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్టుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇన్చార్జ్ కర్రి వేణుమాధవ్ తెలియజేశారు . బీసీల మరియు కుల సంఘాల చట్టసభలో రిజర్వేషన్లు బీసీ నాయకుల పాత్ర పై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇన్చార్జి కర్రి వేణు మాధవ్ పాల్గొని బీసీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు దేశంలో ఎన్నికల సంవత్సరం కాకపోయినా ఎన్నికల మూడు ఈ సంవత్సరమే వచ్చేసిందని ప్రతి పార్టీ కూడా బీసీల అవసరాన్ని గుర్తించే పరిస్థితికి బీసీ ఉద్యమం ఎదిగిందని ఈ సందర్భంగా నాయకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కోలా జనార్దన్ రావు గారు హైదరాబాద్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు భూపేష్ సాగర్ గారు శుభ ప్రదు పాల్గొన్నారు సందర్భానికి తగ్గట్టుగా ఉద్యమ పందాన్ని మార్చాల్సిన అవసరం ఉందని కర్రి వేణుమాధవ్ నాయకులకు తెలియజేశారు

బైక్‌పై విన్యాసాలు చేస్తున్న యువకుల అరెస్ట్

హన్మకొండ, మార్చి 20, (నేటి నిజం ప్రతినిధి): రెండు రోజుల క్రితం నయీమ్ నగర్ మెయిన్ రోడ్ లో అజాగ్రత్తగా, అతివేగంగా, ఇతరుల ప్రాణాలకు హాని కలిగించే విధంగా బైకుపై విన్యాసాలు చేస్తున్న ముగ్గురు యువకులను సోమవారం హన్మకొండ పోలీసులు అదుపులోకి తీసుకొని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసారు. గోదావరిఖనికి చెందిన ముగ్గురు యువకులు చదువు నిమిత్తం హాస్టల్లో ఉంటూ శనివారం నాడు తన మిత్రుడైన కాజీపేట కు చెందిన వ్యక్తి వద్ద కెటిఎమ్ బైక్ తీసుకొని నయీమ్ నగర్ రోడ్డులో విన్యాసాలు చేస్తు వీడియో తీసుకొన్న సదరు వ్యక్తులను గుర్తించి ఈరోజు హన్మకొండ పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఇట్టి వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయాలని సంబంధిత డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ కి సిఫారసు చేశారు, వీరు చదువుతున్న కాలేజీ వారికి వీరిపై చర్యల నిమిత్తం సిఫార్సు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలకు హాని కలిగించే ఏ చర్యలకు పాల్పడిన వ్యక్తులు ఎంతటి వారైనా సరే ఉపేక్షించబోమని కఠిన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా విద్యార్థులు ఇటువంటి ప్రాణాలకు హాని కలిగించే చర్యలకు పాల్పడి తమ విలువైన జీవితాన్ని కోల్పో వద్దని హన్మకొండ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనివాస్ జి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అక్రమ్, క్రైమ్ టీం సభ్యులు శివ, రాజు పాల్గొన్నారు.

సహజీవనం చేస్తున్న జంటల నమోదు కోసం.. సుప్రీంకోర్టులో పిల్

న్యూఢిల్లీ మార్చ్ 20 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: పెళ్లి చేసుకోకుండా కలిసి జీవిస్తూ, సహజీవనం చేస్తున్న జంటల నమోదు కోసం నిబంధనలు, మార్గదర్శకాలు జారీ చేయాలని కోరుతూ ఒక న్యాయవాది సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశాడు. సోమవారం దీనిని పరిశీలించిన ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్, పిటిషన్‌దారుడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కుందేలు తెలివి మాదిరిగా ఈ ఆలోచన ఉందన్నారు. ఈ పిటిషన్‌ను తిరస్కరించారు. దేశ రాజధాని ఢిల్లీలో సహజీవనం చేస్తున్న శ్రద్ధా వాకర్‌ను ఆమె ప్రియుడు ఆఫ్తాబ్ పూనావాలా దారుణంగా హత్య చేసిన సంగతి తెలిసిందే. చంపిన తర్వాత ఆమె శరీర భాగాలను ముక్కలుగా నరికి ఫ్రిజ్‌లో దాచి ఆ తర్వాత పలు ప్రాంతాల్లో పడేశాడు. ఈ సంఘటన దేశ వ్యాప్తంగా కలకలం రేపింది. ఆ తర్వాత ఇలాంటి తరహా సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఒక న్యాయవాది సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశాడు. దేశంలో సహజీవనం చేస్తున్న ప్రతి జంట తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకునేలా మార్గదర్శకాలు, నిబంధనలు జారీ చేయాలని కోర్టుకు విన్నతించాడు. కలిసి జీవిస్తున్న జంటలకు ఆ మేరకు సామాజిక భద్రత కల్పించాలని కోరాడు. లివ్ ఇన్ భాగస్వాముల వల్ల జరిగే నేరాలను ఈ ఆలోచన తగ్గిస్తుందని పేర్కొన్నారు.కాగా, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ ఈ పిల్‌పై మండిపడ్డారు. సహజీవనం చేస్తున్నవారు ఎవరి వద్ద రిజిస్టర్ చేసుకోవాలి? కేంద్ర ప్రభుత్వం వద్దా? లివ్ ఇన్ రిలేషన్‌షిప్‌లో ఉన్న వ్యక్తులతో కేంద్ర ప్రభుత్వానికి ఏమిటి సంబంధం?' అని ప్రశ్నించారు. ఇలాంటి వ్యక్తుల భద్రతకు ప్రయత్నిస్తున్నారా? లేదా వ్యక్తులను లివ్ ఇన్ రిలేషన్‌షిప్‌లో ఉండనివ్వకుండా చేస్తున్నారా? అని నిలదీశారు. సహజీవనం చేస్తున్న జంటలకు ఏ కారణాలతో భద్రత కల్పించాలనుకుంటున్నారు? అని జస్టిస్ చంద్రచూడ్ ప్రశ్నించారు. సామాజిక భద్రత కింద అని న్యాయవాది బదులివ్వగా ఆయనపై మండిపడ్డారు. ఇలాంటి పిల్స్‌పై ఖర్చులు వసూలు చేస్తామని హెచ్చరించారు.

బాలానగర్‌లో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి

-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు

రాజన్న సిరిసిల్ల, మార్చి 20: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని బాలానగర్ లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు అన్నారు. సోమవారం ఆయన బాలానగర్ లో సందర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీడీ కార్మికులు ఇల్లు నిర్మించుకొని గత 25 సంవత్సరాలుగా నివసిస్తుండగా, ఇప్పటివరకు సిసి రోడ్ల మరమ్మతులు గాని, డ్రైనేజీ నిర్మాణం చేపట్టలేదన్నారు. బాలానగర్ ఇప్పటివరకు కనీస వసతులు లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. స్థానిక నాయకులు పూజలు చేసి, చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. ఇకమీదనైనా డ్రైనేజీలు నిర్మించాలని, మంచినీటి సౌకర్యం కల్పించాలని, సిసి రోడ్లు పోయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రా ములు, సిపిఐ పట్టణ సహాయ కార్య దర్శి గాజుల పోశెట్టి, నిర్వాసితులు పాల్గొన్నారు.

టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

రాజన్న సిరిసిల్ల, మార్చి 20: (నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లెళ్ల గ్రామ శివారులో అక్రమంగాఆటోలో తరలిస్తున్న 15 క్వింటాళ్ల రేషన్ బియ్యంనుటాస్క్ ఫోర్స్ పోలీసులు సోమవారం పట్టుకున్నారు.తంగళ్ళపల్లి మండలం జిల్లెళ్ల గ్రామానికి చెందిన పి.శంకర్, కె.శ్రీనివాస్ అనే వ్యక్తులు ఎపి36 ఎక్స్1035,ఎపి15టి ఏ1392 నెంబర్ గల ఆటోలలో ప్రభుత్వ రేషన్ బియ్యం తరిస్తుండగా, తనిఖీ నిర్వహించి, రేషన్ బియ్యాన్నిస్వాధీన పరుచుకున్నారు.

తదుపరి వారిని అదుపులోకి తీసుకోని, తగు చర్యల నిమిత్తం ఆటోలను, రైస్ ను తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో అప్పగించారు. ఈ సందర్భంగా టాస్క్ఫోర్స్ ఎస్ఐలు మాట్లాడుతూ పేదలకు అందవలసిన ప్రభుత్వం రేషన్ బియ్యం అక్రమంగా కొనుగోలు చేసిన, రవాణా చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇట్టి దాడుల్లో టాస్క్ఫోర్స్ ఎస్ఐలు మారంతి, రాజేష్, తిరుపతి, మహిపాల్, పాల్గొన్నారు.

గత ప్రభుత్వంలో స్కిల్డ్ క్రిమినల్స్ చేసిన అతిపెద్ద స్కామ్.. సీఎం జగన్

అమరావతి, మార్చి 20:గత ప్రభుత్వ హయాంలో స్కిల్ డెవలప్ మెంట్ పేరుతో అతిపెద్ద స్కామ్ జరిగిందని, ఇది స్కిల్డ్ క్రిమినల్స్ చేసిన స్కామ్ అని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌పై సీఎం వైయస్ జగన్ సోమవారం అసెంబ్లీలో మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే కాదు.. దేశంలోనే అతిపెద్ద స్కామ్ ఇదన్నారు. దోచేసిన డబ్బును ఎలా జేబులోకి తెచ్చుకోవాలో చంద్రబాబుకు తెలుసు అన్నారు. బాబు అధికారంలోకి వచ్చిన 2 నెలలకే ఈ స్కామ్ ఊపిరి పోసుకుందని చెప్పారు. వ్యూహం ప్రకారం ముఠాగా ఏర్పడి రూ.371 కోట్లు కొట్టేశారని విమర్శించారు. లోపాయికారీ ఒప్పందంతో దోపిడీకి పాల్పడ్డారని చెప్పారు. ఇంత పెద్ద అవినీతి ఎక్కడా చూడలేదని, దోచుకో, పంచుకో, తినుకో అన్నదే వారి విధానమన్నారు. ఈ స్కామ్‌లో చంద్రబాబే ప్రధాన ముద్దాయి అని సాక్ష్యాధారాలతో సీఎం వైయస్ జగన్ శాసన సభ ద్వారా వివరించారు.

రాష్ట్ర చరిత్రలోనే కాకుండా, దేశ చరిత్రలోనే నిరుద్యోగులు, విద్యార్థుల పేరిట జరిగిన అతిపెద్ద స్కామ్ గురించి కొద్ది మాటలు చెప్పాలన్నారు. స్కిల్ పేరిట ఏ రకంగా గత ప్రభుత్వంలో దోచేశారన్నది సభ ద్వారా ఎమ్మెల్యేలకు, ప్రజలకు అవగతం ఉండాలన్నారు. అందుకే ఈ టాఫిక్ మీద బెటర్ క్లారిటీ ఇచ్చేందుకు, అందరికీ తెలియాలనే ఉద్దేశంతో ఈ సభ ద్వారా తెలియజేస్తున్నానన్నారు. స్కిల్ ద్వారా నిజంగా పిల్లల్లో నైపుణ్యం పెంపొందించి ఉద్యోగాల్లో వారికి వచ్చే అవకాశాలను మెరుగు పరచాలని ప్రభుత్వం కృషి చేయాలి. కానీ స్కిలింగ్ పేరుతో ఏకంగా డబ్బులు దోచేయడం అన్నది చంద్రబాబుకు మాత్రమే తెలిసిన గొప్ప స్కిల్ అన్నారు. ఇటువంటి స్కిలింగ్ ద్వారా ఏ రకంగా మన పిల్లలకు నష్టం జరిగింది. గత ప్రభుత్వంలో ఏ రకంగా మోసం చేశారో ప్రజలకు తెలియాలన్నారు.

శబ్దకాలుష్యాన్ని కలిగించే వారిపై కేసులు-సిపి సుబ్బరాయుడు

కరీంనగర్, మార్చి 20: (నేటినిజం ప్రతినిధి): వాహనాలకు అదనపు సైలెన్సర్లు బిగించి శబ్దకాలుష్యానికి కారణం అవుతున్న వాహనదారులతో పాటు వాహనాలకు సైలెన్సర్లను బిగించే మెకానిక్ లు, విక్రయాలు జరిపే ఆటోమొబైల్ దుకాణాదారులపై కేసులు నమోదు చేస్తామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బరాయుడు అన్నారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం ఏలాంటి వాహనాల రూపులేకలు మార్చేందుకు అనుమతి లేదని చెప్పారు..

సోమవారంనాడు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని ఓపెన్ థియేటర్ ఆవరణలో మెకానిక్ లు, ఆటోమొబైల్ దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బరాయుడు మాట్లాడుతూ వాహనాలకు అదనపు సైలెన్సర్లు బిగించడం ద్వారా ఏర్పడుతున్న శబ్దకాలుష్య ప్రభావంతో అనేకమంది అనారోగ్యాలపాలు కావడంతోపాటు విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆటంకం ఏర్పడుతున్నదన్నారు. శబ్దకాలుష్యానికి కారణం అవుతున్న సైలెన్సర్ల వాహనాలు పట్టుబడిన సందర్భాల్లో మెకానిక్ లు, విక్రయాలు జరిపిన ఆటోమొబైల్ దుకాణాల వివరాలు రాబట్టడం జరుగుతుందని అదీగాకుండా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో గుర్తించి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇకపై మెకానిక్ లు శబ్దకాలుష్యానికి కారణమయ్యే సైలెన్సర్లను వాహనాలకు బిగించకూడదని, దుకాణాదారులు విక్రయకూడదని హెచ్చరించారు. శబ్దకాలుష్యానికి కారణం అవుతున్న సైలెన్సర్లను బిగించాలని వచ్చే వాహనదారుల సమాచారం పోలీసులకు అందించాలని చెప్పారు. శబ్దకాలుష్యానికి కారణమవుతున్న వాహనాల ప్రభావంతో వృద్ధులతోపాటు సాధారణ పౌరుల సైతం ప్రాణాపాయ పరిస్థితులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వాహనాల విడిభాగాలు విక్రయించిన సందర్భాల్లో దుకాణాదారులు తేదీని పేర్కొంటూ బిల్లు రశీదులను అందజేయాలని ఆదేశించారు. పోలీసు, రవాణాశాఖ అధికారుల ఉత్తర్వులు పాటించక పోయినట్లయితే కేసులు నమోదై, ఇబ్బందులపాలు కావాల్సి వస్తుందనే విషయాన్ని గుర్తించాలని సూచించారు.

పట్టుబడిన సైలెన్సర్లు రోడ్డు రోలర్ తొక్కించి ధ్వంసం

ఈ మధ్యకాలంలో పట్టుబడిన శబ్దకాలుష్యానికి కారణం అయిన దాదాపు 400 వాహనాల సైలెన్సర్లను పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బరాయుడు, రవాణాశాఖ అధికారుల సమక్షంలో రోడ్డు రోలర్ తో తొక్కించి ధ్వంసం చేశారు. వాహనాలు మెకానిక్ లు, ఆటోమొబైల్ దుకాణాల యజమానుల కళ్ళెదుట ఈ కార్యక్రమం నిర్వహించారు.

శబ్దకారణం అయ్యే సైలెన్సర్లను విక్రయించం

శబ్దకాలుష్యానికి కారణం అయ్యే సైలెన్సర్లను నేటినుండి విక్రయించబోమని ఆటోమొబైల్ దుకాణాలు యజమానులు పోలీస్ కమిషర్ కు హామీ ఇచ్చారు. అలాగే మెకానిక్ లు శబ్దకాలుష్యానికి కారణమయ్యే సైలెన్సర్లను బిగించమని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి (పరిపాలన) జి చంద్రమోహన్, ఏసిపిలు బి విజయ్ కుమార్, సిప్రతాప్, ఎస్సిఐ జి వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు జి తిరుమల్, నాగార్జున రావు, ఏయంవిఐ రజని, ఆర్ఐ లు సురేష్, మల్లేశం, మురళి తదితరులు పాల్గొన్నారు

పదేళ్ల వ్యవధి దాటిన ఆధార్ కార్డులను నవీకరణ చేసుకోవాలి

మెదక్, మార్చి 20: (నేటినిజం ప్రతినిధి):పదేళ్ల వ్యవధి దాటిన ఆధార్ కార్డులను నవీకరణ చేసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. అప్ డేట్ చేసిన ఆధార్ కార్డు వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయని అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ తో కలిసి సమీక్షిస్తూ వివిధ ప్రభుత్వ పథకాలకు, బ్యాంకు సేవలకు ఆటంకాలు లేకుండా ఉండేందుకు గాను 2014 కంటే ముందు ఆధార్ కార్డు పొంది ఇప్పటి వరకు ఒక్కసారి కూడా అప్ డేట్ చేసుకోని వారు వెంటనే నవీకరణ చేసుకోవాలని సూచించారు. నేడు అన్ని రంగాలలో ఆధార్ ను ప్రామాణికంగా గుర్తిస్తూ అడుగుతున్నారని, అన్ని ప్రభుత్వ పథకాలలో లబ్ధిదారులను గుర్తించి ప్రయోజనం కల్పించుటకు, బ్యాంకు ఖాతాలు తెరిచేందుకు, బ్యాంకు రుణాలు పొందేందుకు, ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకునేందుకు,ఆదాయ పన్ను రిటర్నులు దాఖలు చేసేందుకు, ఫించన్లు, రేషన్ కార్డు, డ్రైవింగ్ , ఓటరు గుర్తింపు కార్డు పొందేందుకు ఇలా అన్ని విధాలా ఆధార్ కార్డు వల్ల ప్రయోజనాలున్నాయని అన్నారు. ఆధార్ కార్డు నవీకరణతో పాటు, నూతనంగా ఆధార్ కార్డు పొందుటకు గాను ఆధార్ కేంద్రాలే గాక కామన్ సర్వీస్ కేంద్రాలతో పాటు బ్యాంకులు, పోస్ట్ ఆఫీసులు, బి .ఎస్.యెన్.ఎల్. తదితర వాటిలో ఏర్పాటు చేసిన సేవలు ఉచితంగా పొందవచ్చని కలెక్టర్ సూచించారు. జిల్లాలో మరో ఏడు ప్రాంతాలలో కామన్ సర్వీస్ కేంద్రాల ఏర్పాటుకు ప్రాంతాలను గుర్తిస్తే అనుమతి మంజూరు చేస్తామని కలెక్టర్ సి.ఎస్.సి. అధికారులకు సూచించారు. .ఆధార్ కార్డుల నవీకరణపై అన్ని మండల తహసీల్దార్లు, మండల పరిషద్ అభివృద్ధి అధికారులు, మండల పరిషద్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించడంతో పాటు అంగన్వాడి సూపర్ వైజర్ల ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, నవీకరణలో దొర్లుతున్న తప్పులను గుర్తించి పరిష్కారం చూపాలన్నారు. ఆధార్ కార్డులో పేరు, పుట్టిన పేరు, చిరునామా వంటి వివరాలకు సంబంధించి సరైన ధ్రువపత్రాలతో ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని అన్నారు. నవీకరణ చేయుటలో తగు సలహాలు, సహాయం కోసం 1947 టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేయవచ్చని లేదా ప్టబిబిజూబ://ఎఎజీజీటప్టజీజీతీ.బీతిటజీతి.ణనీల.తిని వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో కూడా నవీకరణ చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఆధార్ ప్రగతిని మానిటరింగ్ చేయుటకు ప్రతి మూడు మాసాలకు ఒకసారి సమావేశమై ఎన్రోల్మెంట్, నమోదు కేంద్రాల ఏర్పాటు, బయోమెట్రిక్ అప్ డేషన్ వంటి కార్యకలాపాలను సమీక్షిస్తూ వేగవంతంగా పూర్తి చేయుటకు కృషి చేస్తున్నామని అన్నారు. జిల్లాలో విద్య, వైద్య, తపాలాశాఖ, బ్యాంకింగ్ రంగంలో ఆధార్ నమోదుకు కిట్స్అందజేశామని,అవి సక్రమంగా పనిచేస్తున్నాయా పరిశీలించి మెషినరీ సమస్య లేదా సాంకేతికసమస్యఉన్న, మానవవనరుల కొరత ఉన్న తెలియపరిస్తే తగు చర్యలు తీసుకుంటామన్నారు. . ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ వేణుగోపాల్ రావు, మీ సేవ జిల్లా మేనేజర్ శశికాంత్, ఈడిఏం సందీప్, డాక్టర్ కిరణ్, సి.ఎస్.సి. జిల్లా మేనేజర్ రాజు, సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

రాజన్న సిరిసిల్ల, మార్చి 20: (నేటినిజం ప్రతినిధి): గత వారం రోజుల క్రిందట అనారోగ్యంతో మరణించిన మేడిచెల్మెల లక్ష్మి రాజ్యం కుటుంబాన్ని ఎంపీటీసీ గాలి పెల్లిసువర్ణ- స్వామి గౌడ్ సోమవారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. తన వంతు సహాయంగా 25కేజీల బియ్యం అందజేశారు. వారితో అలువాల పరశురాములు, గోనె భాస్కర్, అటికం కనకయ్య, గాలిపెల్లి రవి, తునికి నరసయ్య, కట్ట శ్రీనివాస్, ఎరుగోక్కుల రమేష్, చల్ల నరసయ్య, ఊరడి నరసింహారెడ్డి, ఎర్ర కనకయ్య, సాయిలు, పార్వతి రాములు, కూతురు బక్కయ్య, ఎర్ర తిరుపతి, గాలి పెల్లి శ్రీనివాస్ వేణు, కట్ట తిరుపతి, గాలి పెల్లి సతీష్, గాలిపెల్లి శ్రీధర్, కాసర్ల అరుణ్, మైలారం మహేష్, గాలిపెల్లి శ్రీకాంత్, ఎర్ర జంపయ్య, బత్తుల శ్రీనివాస్, చిన్న అంజయ్య, పచ్చిమట్ల మల్లేశం, ఆసినిపర్తి అంజయ్య, వంకాల రాజనర్సు, పచ్చిమట్ల మహేష్, తునికి రవి, ఎంబేరి రాజనర్సు, వడకట్టు రవి, తునికి శ్రీనివాస్, దాసారం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఎంపీటీసీ గాలి పెల్లి సువర్ణ రూ.5016 విరాళం

రాజన్న సిరిసిల్ల, మార్చి 20: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ మండలంకోడుముంజ గ్రామంలో నూతన శ్ర